Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

మంగళవారం, 25 మార్చి, 2025



## 24% పెరిగిన ఎంపీల వేతనాలు

ఇకపై నెల జీతం రూ.1.24లక్షలు

మాజీ సభ్యుల పెన్షన్ రూ.25వేల నుంచి రూ.31వేలకు పెంపు

న్యూఢిల్లీ, మార్చి 24: పార్లమెంటు సభ్యులకు ప్రతినెలా వేతనాలు, పెన్షన్లను కేంద్ర ప్రభుత్వం పెంచింది. పార్లమెంటు సభ్యుల వేతనాలను 24శాతం మేర పెంచుతూ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వశాఖ సోమవారం నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఇప్పటి వరకు నెలనెలా వేతనంగా రూ.లక్ష అందుకున్న పార్లమెంటు సభ్యులు ఇకపై రూ.1.24లక్షలను జీతంగా తీసుకోను న్నారు. అలాగే రోజు వారీ భత్యంగా రూ.2 వేలు అందుకున్న సిట్టింగ్ ఎంపీలు ఇక పై రూ.2,500 భత్యంగా తీసుకో నున్నారు. ఈ క్రమంలోనే మాజీ పార్లమెంట్ సభ్యుల పెన్ష న్ రూ.25వేల నుంచి రూ.31వేలకు పెరిగిం ది. వీటికి అదనంగా ఏటా మొబైల్, ఇంట ర్నెట్‌కు సంబంధించిన అలవెన్సులను ఎంపీ లు పొందనున్నారు. పెంచిన ఈ వేతనాలు ఏప్రిల్ 1, 2023 నుంచి వర్తింపజేయనున్న ట్టు ప్రభుత్వం స్పష్టం చేసింది.



# రుణమాఫీపై రగడ

**పథకం వర్తించని రైతులకు న్యాయం చేయాలి..**
**బీజేపీ సభ్యుడు పాయల్ శంకర్ డిమాండ్**
**పైసా పైసా లెక్కగట్టి రుణమాఫీ చేశాం..**
**ఈ నెలాఖరులోపు 'రైతుభరోసా' ప్రక్రియ పూర్తి**
**వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల సమాధానం**

**హైదరాబాద్, మార్చి 24:** అసెంబ్లీ వేదికగా సోమవారం రాష్ట్ర బడ్జెట్‌పై సాగిన చర్చ వాడీ వేడిగా సాగింది. రుణమాఫీ వందశాతం పూర్తి కాలేదని, రుణమాఫీ వర్తించని రైతులకు న్యాయం చేయాలని బీజేపీ ఎల్పీ ఉపనేత పాయల్ శంకర్ డిమాండ్ చేయగా.. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెంటనే స్పందించారు. దేశంలో రూ.20 వేల కోట్ల రుణాలను ఒకేసారి రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని కొనియాడారు. మంత్రి అనం తరం సభ్యులెవరూ ప్రశ్నించకుండానే 'రైతుభరోసా'పై స్పష్టతనిచ్చారు. ఈ నెలాఖారులోపు రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ చేస్తా మని తేల్చిచెప్పారు. ముందుగా సభ ప్రారంభం కాగా నే మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క పురపాలక, పట్టణాభివృద్ధి, బీసీలు, దివ్యాంగులు, మైనార్టీల సంక్షేమం, ఐటీ, పరిశ్రమలు, వాణిజ్యం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమానికి సంబంధించిన బిల్లులను ప్రవేశపెట్టారు. ఆయా బిల్లులపై ప్రతిపక్ష, విపక్షాలకు చెందిన సభ్యులు అనేక అనుమానాలు వ్యక్తం చేశారు. అభ్యంతరాలు లేవనెత్తారు. వారి ప్రశ్నలకు మంత్రులు సమాధానమిచ్చారు.

**రుణమాఫీ కోసం ఎదురుచూపులు..:** బీజేఎల్పీ ఉప నేత పాయల్ శంకర్ రుణమాఫీ వర్తించని రైతులు తమకెప్పుడు రుణమాఫీ వర్తిస్తుందా? అని ఎదురుచూస్తున్నారని, వారం దరికీ ప్రభుత్వం న్యాయం చేయాలని బీజేపీఎల్పీ ఉప నేత పాయల్ శంకర్ చేశారు. రైతుల సౌకర్యార్థం కం ట్రోల్ రూం ఏర్పాటు చేస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. ఆదిలాబాద్‌లో ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ నిర్మించేందుకు కేంద్రం ముందుకు వచ్చిందని, కానీ.. గత ప్రభుత్వం స్థలం సేకరించలేకపోయిందని, ఈ ప్ర భుత్వమైనా స్పందించి, స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని 25 చెరువులను కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులతో బాగు చేస్తామని కొ న్ని కార్పొరేట్ సంస్థలు ఒప్పందాలు చేసుకున్నాయని, లేక్ వ్యూ పేరిట ఆయా సంస్థలు కోట్లు దండుకున్నాయని ఆరోపించారు. వాటిపై విచారణ జరిపించాల్సిన అవసరం ఉందన్నారు. సుమారు తొమ్మిదేళ్ల నుంచి రాష్ట్రంలో బీసీ కార్పొరేషన్లు మూతపడినట్లు కనిపిస్తున్నదని, ఈ ప్రభుత్వమైనా వాటిని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రంజాన్ సందర్భంగా అంటూ కేవలం మైనార్టీ విద్యాసంస్థలకు మాత్రమే ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించారని, మిగతా వర్గాల ను విస్మరించారని ఆరోపించారు. ఉగాది సందర్భంగా బీసీ వర్గాలకు చెందిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను సైతం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన పథకాలు అమలు చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆపసోపాలు పడుతున్నారనిఎద్దేవా చేశారు. సీఎం పదవిలో ఉండి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని క్యాన్సర్‌తో పోల్చడం సమంజసంగా లేదని అభిప్రాయపడ్డారు. 'ఎన్నికలకు ముందు సీఎం కు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి తెలియదా? అవన్నీ తెలియకుండానే ఇష్టారీతిన హామీలెందుకు ఇచ్చారు' అంటూ నిలదీశారు. రాష్ట్ర ఖజానాను నింపేందుకు వి లువైన ప్రభుత్వ భూములను విక్రయించేందుకు సిద్ధపడడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఒకవేళ భూములు అమ్మాలనుకుంటే ప్రభుత్వమే అమ్మనక్కర్లేదని, – 2వ పేజీలో








# క్యాబినెట్ విస్తరణ

**డిప్యూటీ స్పీకర్, ప్రభుత్వ చీఫ్ విప్ పదవుల భర్తీతో పాటు నామినేటెడ్ పోస్టుల భర్తీకి అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్ .. పీసీసీ కార్యవర్గం కూర్పుపై చర్చ**

**ఖర్గే, రాహుల్‌గాంధీతో సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి ఉత్తమ్, పీసీసీ చీఫ్ భేటీ**

**హైదరాబాద్, మార్చి 24:** తెలంగాణలో మంత్రివర్గ విస్తర ణకు పార్టీ అధిష్ఠానం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఏడాదిన్నర నుంచి ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మంత్రివర్గ కూర్పుపై కసరత్తు పూర్తి అయింది. ఖాళీగా ఉన్న ఆరు స్థానాలను భర్తీ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఉగాది పండుగలోగానే క్యాబి నెట్ విస్తరణ పూర్తి చేయాలని నిర్ణయం తీసుకున్నట్లుగా సమాచారం. కాంగ్రెస్ అధి ష్ఠానం పిలుపుతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీ సీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు సోమవారం సాయంత్రం ఢిల్లీకి వెళ్లి.. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతి పక్ష నేత రాహుల్‌గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో సమావేశమయ్యారు. ఢిల్లీలోని ఇందిరాభవన్‌లో దాదాపు రెండుగంటల పాటు సమావేశమై మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కార్యవర్గ కూర్పు, నామినేటెడ్ పదవుల భర్తీతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి, పార్టీ బలోపేతంపై వారు చర్చించారు. ప్రధానంగా మంత్రివర్గ విస్తరణపైనే ఎక్కువగా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఖాళీగా ఉన్న ఆరు బెర్తులకు దాదాపు డజన్ మంది ఎమ్మెల్యేలు పోటీపడుతున్న అంశాన్ని చర్చిం చారు. జిల్లాలు, సామాజిక అంశాలతో పా టు ఎన్నికల ముందు ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చినప్పుడు మంత్రిపదవిపై ఇచ్చిన హామీలపై చర్చించారని తెలిసింది. నిజామాబాద్ జిల్లాకు చెందిన మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి, నల్లగొండ జిల్లా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఉమ్మడి పాలమూరు జిల్లా మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్, అదిలాబాద్ జిల్లా నుంచి చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్, ప్రేమ్‌సాగర్‌రావు ఖరారు చేసినట్లుగా తెలిసింది. అయితే ముస్లిం మైనార్టీ నుంచి ఎమ్మెల్సీ అమీర్‌అలీఖాన్ పేరు కూడా పరిశీలనకు – మిగతా 2వ పేజీలో






# ఎంఎంటీఎస్ రైలులో యువతిపై అత్యాచారయత్నం

**భయంతో రైలు నుంచి దూకిన బాధితురాలు**
**తీవ్రగాయాలు, గాంధీ ఆస్పత్రికి తరలింపు**
**అల్వాల్, గుండ్ల పోచంపల్లి రైల్వే స్టేషన్ల మధ్య ఘటన**

**హైదరాబాద్ సిటీబ్యూరో, మేడ్చల్, మార్చి 24:** హైదరాబాద్‌లో దారుణ ఘటన జరిగింది. సికింద్రా బాద్ నుంచి మేడ్చల్‌కు వెళుతున్న ఎం ఎంటీఎస్ రైలులో ఓ యువతి (23)పై ఓ యువకుడు (25) అత్యాచారయత్నం చేశాడు. దీంతో భయంతో నడుస్తున్న రైలులో నుంచి భయటకు దూకిన ఆమె కు తీవ్ర గాయాలయ్యాయి. అల్వాల్, – 2వ పేజీలో

## శాంతిభద్రతలు దారుణం

**విచారణ వేగవంతం చేయాలి: కేటీఆర్**
**మహిళలకు భద్రత కల్పించడంలో విఫలం: హరీశ్‌రావు**

2వ పేజీలో ⏭



# ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ఇక డ్రిల్లింగ్.. బ్లాస్టింగ్!

**సొరంగం తవ్వకాన్ని కొనసాగించేందుకు, ప్రస్తుత సహాయక చర్యలకు ఇదే విధానం**

**సీఎం రేవంత్‌కు అధికారుల ప్రతిపాదన**
**నిపుణుల కమిటీని నియమించి,**
**కేంద్రం అనుమతి పొందాలన్న సీఎం**

**హైదరాబాద్, మార్చి 24:** శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్–ఎల్‌బీసీ) టన్నెల్‌లో ఇకపై డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్ విధానం అనుసరించాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. సొరంగం తవ్వకం కొనసాగింపుతోపాటు ప్రస్తుతం టన్నెల్ ప్రమాదస్థలి వద్ద చేపడుతున్న సహాయక చర్యల్లో కూడా ఈ విధానాన్ని అమలు చేయాలన్న నిర్ణయానికి వచ్చింది. సోమవారం ఎస్–ఎల్‌బీసీ టన్నెల్ సహాయక చర్యలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీ కమిటీ హాలులో మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలతో కలిసి సమీక్ష నిర్వహించారు. టన్నెల్ లోపల – మిగతా 2వ పేజీలో

## బెట్టింగ్ యాప్స్ కేసులో.. శ్యామలకు ప్రశ్నలు

**4 గంటల పాటు విచారించిన పోలీసులు**
**విదేశాలకు ఇమ్రాన్‌ఖాన్, హర్ష సాయి!**
**యాప్ నిర్వాహకులకూ త్వరలో నోటీసులు**

2వ పేజీలో ⏭

**షారుఖ్, సచిన్, కోహ్లీపైనా కేసు పెట్టాలని గ్రీన్స్ అధ్యక్షుడి ఫిర్యాదు**

# త్వరలో భూముల ధరల పెంపు

**భూ భారతి అమల్లోకి వచ్చాక రిజిస్ట్రేషన్ చార్జీల పెంపు**
**ఎల్ఆర్ఎస్ గడువు పెంచం**
**మండలానికి ఒక సర్వేయర్, డిప్యూటీ సర్వేయర్**
**అన్‌లైన్‌లోని 12 లక్షల సాదాబైనామాలనే పరిష్కరిస్తాం**
**రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి**

**హైదరాబాద్, మార్చి 24:** భూముల విలువ త్వరలోనే పెంచుతామని, భూ భారతి అమల్లోకి వచ్చాక రిజిస్ట్రేషన్ చార్జీలు పెరుగుతాయని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగు లేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఎల్ఆర్ఎస్ స్కీమ్ గడువు ఈనెల 31 వరకు ఉందని, ఆ తర్వాత గడువు పెంచే ఆలో చన ప్రభుత్వానికి లేదని మంత్రి పేర్కొన్నారు. మార్చి 31 వరకు ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకుంటే 25 శాతం డిస్కౌంట్ వర్తిస్తుందని, ఆ తర్వాత ఇళ్లు కట్టుకోవడానికి పర్మి షన్ కావాలంటే 100 శాతం ఎల్ఆర్ఎస్ కట్టాల్సిందేనని మంత్రి స్పష్టంచేశారు. సోమవారం అసెంబ్లీ లాబీలోని ఆయ న ఛాంబర్‌లో మీడియాతో చిట్‌చాట్‌లో ఈ విషయం చెప్పా రు. భూ భారతి పూర్తయిందని, త్వరలోనే అందుబాటు లోకి తీసుకొస్తామన్నారు. ధరణి సమస్యలు దాదాపు పరిష్కార మైనాయని మంత్రి వివరించారు. 'భూ సర్వే కోసం త్వరలో ప్రతీ మండలానికి సర్వేయర్, డిప్యూటీ సర్వేయర్‌ను నియ మిస్తాం. లైసెన్స్‌డ్ సర్వేయర్‌లకు అవకాశం ఇస్తాం. రాష్ట్ర వ్యాప్తంగా 6 వేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లకు అవకాశం ఇస్తాం. మ్యాప్‌లేని వాళ్లకి కూడా సర్వే చేయించి నిర్ధారిస్తాం. 10,956 వీఆర్ఏ పోస్టులను మంజూరు ఇచ్చాం. ఇప్పటికే ఉన్న వీఆర్ఏలకు ఇంటర్మీడియట్ విద్యార్హత పెట్టాం. భూమి సర్వే అనేది అమ్మకం, కొనుగోలుదారు రిక్వెస్ట్ మేరకే జరుగుతుంది. అది చట్టంలోనే ఉంది, ప్రభు త్వం ప్రత్యేకంగా భూ సర్వే ఏమి చేయదు. పొజిషన్‌లో ఉన్న భూమి, రికార్డులకు చాలా తేడా ఉంది.

వాయిస్ టుడే
హైదరాబాద్
మంగళవారం, 25 మార్చి, 2025

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ఇక డ్రిల్లింగ్.. బ్లాస్టింగ్!

(మొదటి పేజీ తరువాయి)

చిక్కుకున్న వారిని బయటికి తీసుకొచ్చేందుకు అవసరమైన సహాయక చర్యలు కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. వీటిని నిరంతరం దగ్గరుండి పర్యవేక్షించేందుకు ఐఏఎస్ అధికారి శివశంకర్ లోతేటిని ప్రత్యేకాధికారిగా నియమించాలని సీఎస్ శాంతికుమారికి సూచించారు. ఈ సందర్భంగా ప్రమాదస్థలిలో నెల రోజులుగా కొనసాగుతున్న సహాయక చర్యల పురోగతిని రెవెన్యూ (విపత్తు నిర్వహణ విభాగం) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్విందకుమార్, ఆర్మీ కల్నల్ పరీక్షిత్ మెహ్రా.. ముఖ్యమంత్రికి వివరించారు. మొత్తం 700 మంది సిబ్బంది ఆపరేషన్‌లో నిమగ్నమైనట్లు తెలిపారు.

**పవర్ పాయింట్ ప్రజెంటేషన్..**

టన్నెల్‌లో ప్రమాదం జరిగిన నాటి పరిస్థితి, ప్రస్తుత పరిస్థితి, రెస్క్యూ ఆపరేషన్ జరుగుతున్న తీరుపై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. శ్రీశైలం (ఇన్‌లెట్) నుంచి సొరంగంలో 14 కిలోమీటర్ల దూరంలో ప్రమాదం జరిగినందున.. గాలి, వెలుతురు తక్కువగా ఉండటంతో సహాయక చర్యలు చేపట్టడం సంక్లిష్టంగా మారిందని సీఎంకు తెలిపారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో 30 మీటర్ల మేర ప్రదేశాన్ని అత్యంత ప్రమాదకర జోన్‌గా గుర్తించినట్లు నివేదించారు. అయితే ప్రమాదంలో చిక్కుకున్న కార్మికుల ఆచూకీ తెలుసుకోవడానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఇన్‌లెట్ వైపు నుంచి టీబీఎంను పూర్తిగా తొలగిస్తున్నందున.. ఇకపై డ్రిల్లింగ్, బ్లాస్టింగ్ విధానంలో టన్నెల్ తవ్వకం చేపట్టడం ఉత్తమమని అధికారులు నివేదించగా.. ఇందుకోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని సీఎం నిర్దేశించారు. ఒక ఉన్నతస్థాయి నిపుణుల కమిటీ నివేదికతో కేంద్ర మంత్రిత్వశాఖల నుంచి డ్రిల్లింగ్, బ్లాస్టింగ్ విధానానికి అనుమతి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**ఏప్రిల్ 10 కల్లా రెస్క్యూ ఆపరేషన్ పూర్తి..**

టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న వారిలో ఇప్పటికి ఒక్కరి మృతదేహం మాత్రమే లభ్యమైన నేపథ్యంలో.. మిగిలిన ఏడుగురి ఆచూకీ కనుగొనేందుకు ఎంత సమయం పడుతుందని సీఎం రేవంత్ ఆరా తీశారు. దీంతో ఏప్రిల్ 10వ తేదీ కల్లా రెస్క్యూ ఆపరేషన్ పూర్తవుతుందని అధికారులు తెలిపారు. రెస్క్యూ ఆపరేషన్‌కు కూడా డ్రిల్లింగ్, బ్లాస్టింగ్ విధానమే మేలు అని అధికారులు చెప్పగా.. వెంటనే నిపుణుల కమిటీని వేసి అనుమతులు సాధించాలని సీఎం అన్నారు. ఇదిలా ఉండగా.. ఇన్‌లెట్ టీబీఎంపైనే టన్నెల్ పైకప్పు కూలడంతో ఇప్పటికే అది దాదాపుగా ధ్వంసమయిందని అధికారులు తెలిపారు. దాని భాగాలను కట్ చేస్తున్నామని చెప్పారు. ఆ స్థానంలో కొత్త టీబీఎం కాకుండా ఇన్‌లెట్ వైపు పూర్తిగా సొరంగం తవ్వకానికి డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్ విధానం అనుసరించాలని అన్నారు. ఔట్‌లెట్ వైపు మాత్రమే టీబీఎంకు త్వరలో బేరింగ్‌ను అమర్చి వినియోగించాలని నివేదించగా.. సీఎం అంగీకరించారు. ఈ సమావేశం లో తెలంగాణ, ఆంధ్రా సబ్ ఏరియా జనరల్ ఆఫీసర్ కమాండింగ్ అజయ్ మిశ్రా, నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, సింగరేణి సీఎండీ ఎన్.బలరాం, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, ఎన్జీఆర్ఐ, జీఎస్ఐ, సింగరేణి, హైడ్రా, ఫైర్ సర్వీసెస్ ప్రతినిధులు, ఎస్ఎల్బీసీ పనులు చేపడుతున్న కాంట్రాక్టు కంపెనీ జేపీ అసోసియేట్స్ ఎండీ పంకజ్‌గౌర్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్, ఎస్పీ పాల్గొన్నారు.



# శాంతిభద్రతలు దారుణం

**హైదరాబాద్/ గాంధీఆస్పత్రి:** రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి దారుణంగా తయారైందని, ఎంఎంటీఎస్ రైలులో అత్యాచారయత్నం ఘటనలో ఓ యువతి తీవ్ర గాయాలపాలవడం అత్యంత బాధాకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు 'ఎక్స్'లో వ్యాఖ్యానించారు. ఈ ఘటనపై రైల్వే పోలీసులు దర్యాప్తు వేగవంతం చేసేలా ఆదేశించాలని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కోరారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించడం వల్లే ఈ తరహా ఘటనలు జరుగుతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. రైలులో యువతిపై అత్యాచారయత్నం ఘటన మొత్తం తెలంగాణ సమాజాన్ని కలిచివేసేదిలా ఉందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. హోంశాఖ బాధ్యతలు చూస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి చేతగానితనం వల్లే రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని తెలిపారు. రాష్ట్ర రాజధానిలో ఈ తరహా దారుణాలు జరుగుతుంటే, ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం, రైల్వే సిబ్బంది ఏమి చేస్తోందని ప్రశ్నించారు. ఎంఎంటీఎస్ రైలులో యువతిపై అత్యాచారయత్నం ఘటన పట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రైల్వే ఎస్పీ చందన దీప్తితో కవిత ఫోన్లో మాట్లాడి యువతిపై అత్యాచారయత్నం ఘటనపై ఆందోళన వ్యక్తం చేశారు.


**మహిళలకు భద్రత కరువైంది: సబిత, శ్రీనివాస్‌గౌడ్**

నడుస్తున్న రైలులో అత్యాచారయత్నం రాష్ట్రానికే సిగ్గుచేటని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మహిళలకు భద్రత కరువైంద ని మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాసగౌడ్ ఆవే దన వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ గాంధీఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధిత మహిళను వారు సోమవారం పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో షీ టీమ్ పనితీరు ప్రశ్నార్థకంగా మారిందని విమర్శించారు.

# కేసీఆర్ విషయంలో మౌనమేల..?

## ఆయన దొంగనోట్లు ముద్రిస్తున్నారని.. ధర్నాలు చేసింది కాంగ్రెస్ నేతలే కదా: కేంద్ర మంత్రి బండి సంజయ్

**హైదరాబాద్, మార్చి 24:** దొంగ నోట్ల కేసుతో సంబంధమున్నట్లు ఆరోపణలు వచ్చిన మాజీ సీఎం కేసీఆర్‌పై చర్యలు తీసుకోకుండా ఎందుకు మౌనంగా ఉన్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. కేసీఆర్‌పై మౌనం.. కాంగ్రెస్ బీఆర్ఎస్‌ల మధ్య ఉన్న అవగాహనకు నిదర్శనమని స్పష్టం చేశారు. నాడు టీడీపీ ప్రభుత్వంలో రవాణా శాఖ మంత్రిగా కేసీఆర్ పనిచేసినప్పుడు.. "దొంగ నోట్ల మంత్రిని సాగనంపుదాం" అంటూ కాంగ్రెస్ నాయకులు ధర్నాలు కూడా చేశారని గుర్తుచేశారు. బీఆర్ఎస్ అధినేతకు బీదర్‌లో దొంగ నోట్లు ముద్రించే ప్రింటింగ్ ప్రెస్




ఉందని, ఎన్నికలప్పుడు బీఆర్ఎస్ నాయకులు పంచినవన్నీ దొంగనోట్లే అంటూ బండి సంజయ్ ఆదివారం కరీంనగర్‌లో చేసిన ఆరోపణపై బీఆర్ఎస్ నాయకులు మూకుమ్మడిగా ఎదురుదాడి చేశారు. కొన్ని పోలీసు స్టేషన్లలో ఆయనపై ఫిర్యాదులు కూడా చేశారు. ఈ నేపథ్యంలో సంజయ్ సోమవారం ఎక్స్ వేదికగా స్పందించారు. కేసీఆర్ దొంగ నోట్ల వ్యవహారం తాను కొత్తగా చెప్పింది కాదని.. 1997లోనే కాంగ్రెస్ నాయకులు పెద్దఎత్తున ఆందోళనలు చేశారని పేర్కొన్నారు. మరోవైపు, బండి సంజయ్ వ్యాఖ్యలు ముమ్మాటికీ నిజమేనని, అందుకు తగిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ప్రకాశ్‌రెడ్డి, అధికార ప్రతినిధి ఎన్.వి.సుభాష్, జాతీయ ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి కుమార్ స్పష్టం చేశారు. "1996–99 మధ్య కేసీఆర్ రవాణా శాఖ మంత్రిగా ఉన్న సమయంలోనే ప్రతాని రామకృష్ణ గౌడ్‌తో కలిసి దొంగ నోట్లను ముద్రించారు" అని వారు పేర్కొన్నారు.

# రేపోమాపో నూతన కమల సారథి!

## పార్టీ జాతీయ అధ్యక్షుని రేసులో కిషన్ రెడ్డి?

**హైదరాబాద్, మార్చి 24:** రెండు మూడు రోజుల్లో బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షుడిని నియమించేందుకు కసరత్తు జరుగుతోందని పార్టీ వర్గాలు తెలిపాయి. అందుకే ఆదివారం రాత్రి హుటాహుటిన కేంద్రమంత్రి, ప్రస్తుత రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని ఢిల్లీకి పిలిచారని సమాచారం. ఆదివారం నగరంలో ముందే నిర్ణయించిన బీహార్ దివస్ కార్యక్రమానికి కిషన్‌రెడ్డి హాజరుకావాల్సి ఉంది. అందుకు తగ్గట్లుగా నిర్వాహకులు ఏర్పాట్లు కూడా చేశారు. అయితే చివరి నిమిషంలో ఆయన ఈ కార్యక్రమానికి



రావడంలేదని సమాచారం వచ్చింది. అయితే ఇందుకు సోమవారం పార్లమెంటులో మొదటి ప్రశ్నకు సమాధానం కిషన్‌రెడ్డి ఇవ్వాల్సి ఉన్నందునే.. అని పార్టీకి చెందిన కొందరు చెబుతున్నా, అది కరెక్టు కాదని.. పార్టీ నూతన అధ్యక్షుని నియామకంతో పాటు జాతీయ అధ్యక్షుని నియామకానికి సంబంధించిన అంశాలపై చర్చించేందుకు హఠాత్తుగా ఢిల్లీ నుంచి పిలుపు వచ్చిందని అంటున్నారు. ఇక డీలిమిటేషన్, హిందీ భాష వ్యవహారంపై ఇప్పుడు దక్షిణాది నుంచి వ్యతిరేకత వస్తుందేమోననే భయం కూడా ఢిల్లీ పెద్దలకు పట్టుకుందని.. ఈ నేపథ్యంలో బీజేపీ జాతీయ అధ్యక్షుని పదవిని కూడా దక్షిణాది వారికి ఇచ్చి చల్లబర్చే విషయం ఆలోచిస్తున్నారని సమాచారం. అందుకే కిషన్‌రెడ్డికి ఈ పిలుపు అని కూడా పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కిషన్‌రెడ్డిని జాతీయ పార్టీకి అధ్యక్షుడిని చేసే అవకాశాలు కూడా ఉన్నాయని అంటున్నారు. అందుకే ఇప్పుడు అందరి దృష్టి ఢిల్లీపై పడింది. పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎంపికకు కూడా సమయం దగ్గరపడిన నేపథ్యంలో తెలంగాణ అధ్యక్షుని ఎంపిక రెండు మూడు రోజుల్లో పూర్తవుతుందని భావిస్తున్నారు. మరోవైపు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి బీజేపీ జాతీయ అధ్యక్ష పదవిని కట్టబెడితే రాష్ట్రం నుంచి రాజ్యసభ సభ్యుడు డా. కె లక్ష్మణ్‌కు కేంద్ర మంత్రివర్గంలో చోటు లభిస్తుందనే చర్చ జరుగుతోంది. ఏప్రిల్ మొదటి వారంలోపు బీజేపీలో అనేక కీలకమైన అప్‌డేట్స్ చోటుచేసుకుంటాయని తెలుస్తోంది.

# రుణమాఫీపై రగడ

(మొదటి పేజీ తరువాయి)

రియల్ ఎస్టేట్ ఏజెంట్లకు అప్పగించినా సరిపోతుందన్నారు. 'భూములు అమ్మి చేసే అభివృద్ధి.. ఒక అభి వృద్ధా?' అంటూ మండిపడ్డారు. ఆర్థిక పరిస్థితి బాగా లేదంటూనే సీఎంవో అధికారులు ప్రాజెక్టుల విజిట్ కోసం హెలీక్యాప్టర్లను వినియోగించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు.

**పైసా పైసా లెక్కగట్టి రుణమాఫీ చేశాం..: తుమ్మల**

రుణమాఫీ బీజేపీఎల్పీ ఉప నేత పాయల్ శంకర్ లేవనెత్తిన ప్రశ్నలకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందించారు. 'దేశంలో మరే ఇతర రాష్ట్రంలో అమలు చేయని విధంగా రుణమాఫీ అమలు చేశాం. చిన్న రాష్ట్రమైనప్పటికీ ఒకేసారి రూ. 20 వేల కోట్ల రుణమాఫీ చేసి రికార్డు సృష్టించాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో కేవల రూ.11 వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేసింది. అది కూడా నాలుగు దఫాలుగా మాఫీ చేసింది. ఆ మొత్తం కనీసం వడ్డీలకైనా సరిపోలేదు. సగం మంది రైతుల రుణాలైనా మాఫీ కాలేదు. ఆ భారాన్ని కూడా ఇప్పుడు మా ప్రభుత్వమే మోసింది. మొత్తంగా లెక్కగట్టి మరీ రైతు రుణమాఫీ చేశాం. తద్వారా రైతులకు రూ.2 లక్షల వరకు రుణవిముక్తి కలిగింది. రైతులను మోసగించిన వారు, దగా చేసిన వారిప్పుడు రుణమాఫీ గురించి మాట్లాడితే రైతులు అసహ్యించుకుంటారని తీవ్ర స్వరంలో వ్యాఖ్యానించారు. అలాగే ఈ నెలాఖరులోపు రైతుభరోసా సొమ్మును సైతం రైతుల ఖాతాల్లో జమ చేస్తామని స్పష్టం చేశారు.

**ఫీజు రీయింబర్స్‌మెంట్ అందరికీ ఇచ్చాం..**
**– మంత్రులు పొన్నం, శ్రీధర్ బాబు**

బీజేపీ ఎల్పీ ఉపనేత పాయల్ శంకర్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై చేసిన వ్యాఖ్యలపై మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు స్పందించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అర్హులందరికీ చెల్లించామని స్పష్టం చేశారు. రంజాన్ సందర్భంగా ఇమామ్, మౌజన్లకు పెండింగ్ వేతనాలు చెల్లించామని స్పష్టం చేశారు. అలాగే ఉగాది సందర్భంగా ఆలయ అర్చకులకు సైతం వేతనాలు చెల్లిస్తామని తేల్చిచెప్పారు.

**40శాతం వీధి దీపాలు వెలగడం లేదు..**
**– బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద**

హైదరాబాద్ మహానగర పరిధిలో రాత్రిళ్లు 40శాతం వీధి దీపాలు వెలగడం లేదని బీఆర్ఎస్ సభ్యుడు కేపీ వివేకానంద వాపోయారు. సీసీ కెమెరాల నిర్వహణ సైతం అధ్వానంగా ఉందని విమర్శించారు. బడ్జెట్‌లో జలమండలి పనులకు సరైన కేటాయింపులు చేయకపోవడం దారుణమని దుయ్యబట్టారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పద్దులో రూ.120 కోట్లు కేటాయించేందని, ఆ కేటాయింపులు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు రూ.50 కోట్లకు పడిపోయిందని ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఎందుకు నిధులు కేటాయించలేదో సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. నగరంలో విద్యుత్ సమస్య పరిష్కారానికి 72 సబ్ స్టేషన్లు నిర్మించాల్సి ఉందని, ఏడాది క్రితం ఈ ప్రతిపాదన జరిగిందని సభ దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వ పెద్దలు తమకు కావాల్సిన వ్యక్తికి కాంట్రాక్టు ఇచ్చేందుకు సిద్ధమైందని, ఏకంగా 200 సబ్ స్టేషన్ల నిర్మాణానికి టెండర్లు పిలిచారని అభ్యంతరం వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య పనులకు సర్కార్ రాంకీ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుందని, కానీ.. క్షేత్రస్థాయిలో పనులు మాత్రం కార్మికులే చేస్తున్నారని, బిల్లులు మాత్రం రాంకీ సంస్థకు వెళ్తున్నాయని దుయ్యబట్టారు. ఎల్ఆర్ఎస్ పేరుతో సర్కార్ వసూళ్లకు పాల్పడుతున్నదని, ప్రభుత్వం ఉచితంగా ఎల్ఆర్ఎస్ ప్రక్రియ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చాక రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని చెప్తుందని, వాటి గ్రౌండింగ్‌పై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**50 శాతం చెరువులు అన్యాక్రాంతం కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి**

పదేళ్ల పాటు సాగిన బీఆర్ఎస్ పాలనలో హైదరాబాద్ మహానగర పరిధిలోని 50శాతం చెరువులు అన్యాక్రాంతమయ్యాయని కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆరోపించారు. ధరణి పేరుతో గత పాలకులు ప్రభుత్వ భూములు, పేదల భూములను కొల్లగొట్టారని మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చెందిన 90 ఎకరాల భూమిని బెదిరించి చౌకగా సొంతం చేసుకున్నారని ఆరోపించారు. కబ్జాలపై విచారణ జరిపించాలన్నారు. హుస్సేన్ సాగర్ నీటిని కొబ్బరి నీరులా మారుస్తానని బీరాలు పలికారని, హైదరాబాద్‌ను డలాస్ చేస్తామని చిలుక పలుకులు పలికారని, కానీ.. ఆచరణలో మాత్రం పూర్తిగా విఫలమయ్యారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణాత్మకంగా ముందుకు వెళ్తుందని, దీనిలో భాగంగానే లండన్‌కు దీటుగా ఫ్యూచర్ సిటీ నిర్మిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. హయత్ నగర్ వరకు నిర్మించ తలపెట్టిన మెట్రో రైల్ లైన్‌ను పెద్ద అంబర్‌పేట వరకు పొడిగించాల్సిన అవసరం ఉందన్నారు.

**సర్కార్ భూములు ఎందుకు అమ్మకూడదు?**

ప్రభుత్వ భూముల అమ్మ కంపై బీజేపీ ఎల్పీ ఉపనేత పాయల్ శంకర్ ప్రశ్నలకు అసెంబ్లీ వ్యవ హారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సమాధానమిచ్చారు. 'భూముల అమ్మొద్దు.. కానీ, అభివృద్ధి కావాలంటే ఎలా కుదురుతుంది' అని ప్రశ్నించారు. ఒకవైపు కేంద్రం ప్రభుత్వ రంగ సంస్థల న్నింటినీ ప్రైవేటీకరిస్తున్నదని, కానీ.. రాష్ట్రప్రభుత్వం భూములు అమ్మితే మాత్రం తప్పుబట్టడం సరికాదన్నారు. **– శ్రీధర్‌బాబు**

# బెట్టింగ్ యాప్స్ కేసులో.. శ్యామలకు ప్రశ్నలు

**హైదరాబాద్ సిటీ/పంజాగుట్ట/మియాపూర్, మార్చి 24:** బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసులో పంజాగుట్ట పోలీసులు యాంకర్ శ్యామలను 4 గంటలు విచారించారు. ఇప్పటికే ఆమె హైకోర్టు ద్వారా అరెస్టు నుంచి రక్షణ పొందగా.. పోలీసులు నోటీసులు జారీ చేయడం తో సోమవారం ఉదయం తన న్యాయవాదితో కలిసి విచారణకు హాజరయ్యారు. డీఐ శ్రావణ్‌కుమార్ నేతృత్వంలో ఓ మహిళా ఎస్సై ఆమెను ప్రశ్నించారు. విచారణ తర్వాత శ్యామల మీడియాతో మాట్లాడుతూ పోలీసుల ప్రశ్నలకు జవాబులిచ్చానని, ఎప్పుడు విచారణకు పిలిచినా హాజరవుతానని చెప్పారు. బెట్టింగ్ యాప్స్ కేసులో అసలు నేరస్థులను పట్టుకోవడంలో పోలీసులకు సహకరిస్తానన్నారు. కాగా, బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ కేసులో 11 మందిపై పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. యూట్యూబర్లు ఇమ్రాన్‌ఖాన్, హర్షసాయి విదేశాలకు వెళ్లినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఇప్పటి వరకు శ్యామల సహా.. టేస్టీ తేజ, కిరణ్, విష్ణుప్రియ, రీతూచౌదరిని పోలీసులు విచారించి, వారి వాంగ్మూలాన్ని నమోదు చేశారు. విష్ణుప్రియ, రీతూచౌదరిని మంగళవారం మరోమారు విచారిస్తారు. మిగతా నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

**మియాపూర్‌లో కేసులో..:** 19 బెట్టింగ్ యాప్‌లకు సంబంధించి 25 మందిపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. వీరి లో జగిల్‌రమ్మీ, యోలో 247, ఎయిర్‌ప్లే, జీత్‌విన్, ధనీబుక్ 365, మామ–247, తెలుగు–365, ఎస్–365, జే–365, జడ్ఎక్స్‌ఫ్యారీ, మ్యాచ్‌తాజ్–777బుక్, ఆంధ్ర– 365 యాప్‌ల నిర్వాహకులున్నారు. వీరికి నోటీసులి చ్చి, విచారించడానికి పోలీసులు



సిద్ధమవుతున్నారు.

**మెట్రోకు మినహాయింపా..?:** కాగా, హైదరాబాద్ మెట్రోరైల్‌లో వారం క్రితం ఇలాంటి యాడ్స్ రావడంపై నెటిజన్లు సోషల్ మీడియాలో మండిపడుతున్నారు. మూడే ళ్ల క్రితం ఆన్‌లైన్ రమ్మీ, మైజాక్‌పాట్ రీడ్స్, ప్లే క్రికెట్, పోకర్, తీన్‌పత్తీ, రూట్లీ బెట్టింగ్ యాప్స్‌పై మెట్రోలో యాడ్స్ వచ్చా యి. అప్పట్లోనే వీటి పై విమర్శలు రాగా.. "మరోమారు ఇలాంటి యాడ్స్ రాకుండా జాగ్రత్త పడతాం" అని మెట్రో అధికారులు వివరణిచ్చారు. నాలుగేళ్ల క్రితం బెట్టింగ్ యాప్స్‌పై ప్రకటన చేసిన సెలబ్రిటీలపై కేసు పెట్టిన పోలీసులు మెట్రోకు ఎలా మినహాయింపులిస్తారని నెటిజన్లు నిలదీస్తున్నారు.

**షారుఖ్, సచిన్ కోహ్లీపైనా..:** బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన బాలీవుడ్ నటుడు షారుఖ్‌ఖాన్, క్రికెటర్లు సచిన్, కోహ్లీపై సోమవారం పంజాగుట్ట పోలీసులకు హైదరాబాద్ గ్రీన్స్ అధ్యక్షుడు అర్జున్‌గౌడ్ ఫిర్యాదు చేశారు. వీరిపైనా కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

# క్యాబినెట్ విస్తరణ

వచ్చినట్లుగా తెలిసింది. ఇక మహిళా కోటాలో విజయశాంతి పేరు కూడా పరిశీలనకు వచ్చినట్లుగా పార్టీ వర్గాలు తెలిపాయి. ఉమ్మడి రంగారెడ్డి నుంచి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి మంత్రివర్గంలో చోటు కోసం పోటీ పడుతున్నారు. వీరిలో ఒకరికి డిప్యూటీ స్పీకర్ లేదా ప్రభుత్వ చీఫ్ విప్ పదవి ఇవ్వాలనే నిర్ణయానికి వచ్చినట్లుగా సమాచారం. మూసీ రివ ర్‌ఫ్రంట్ చైర్మన్ పదవిని మల్‌రెడ్డి రంగారెడ్డికి ఇవ్వాలని నిర్ణయించినట్లుగా తెలి సింది. మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారికి డిప్యూటీ స్పీకర్, మున్నూరు కాపు సామాజికవర్గానికి ప్రభుత్వ చీఫ్ విప్ పదవి ఇవ్వాల ని నిర్ణయం తీసుకున్నట్లుగా సమాచారం.

**అన్ని అంశాలు త్వరలోనే కొలిక్కి: మహేష్‌కుమార్**

కాంగ్రెస్ పెద్దలతో జరిగిన భేటీలో మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కార్యవర్గ కూర్పుతో పాటు నామినేటెడ్ పదవుల భర్తీపై చర్చ జరిగిందని పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ తెలిపారు.

# ఎంఎంటీఎస్ రైలులో యువతిపై అత్యాచారయత్నం

(మొదటి పేజీ తరువాయి)

గుండ్ల పోచంపల్లి రైల్వే స్టేషన్ల మధ్య జరిగిన ఈ ఘటన కలకలం సృష్టించింది. సికింద్రాబాద్ రైల్వే పోలీసుల కథనం మేరకు.. అనంతపురం జిల్లాకు చెందిన ఓ యువతి మేడ్చల్‌లోని ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తోంది. ఈ నెల 22న సాయంత్రం మేడ్చల్ రైల్వేస్టేషన్ నుంచి ఎంఎంటీఎస్ రైలులో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకుంది. ఆమె సెల్ ఫోన్ రిపేర్ చేయించుకుని తిరిగి సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు వచ్చి ఎంఎంటీఎస్‌లో మహిళల కోచ్‌లో మేడ్చల్‌కు బయలుదేరింది. అప్పటికే ఆ బోగీలలో ప్రయాణిస్తున్న ఇద్దరు మహిళలు మార్గమధ్యంలోని అల్వా రైల్వేస్టేషన్లో దిగిపోయారు. అనంతరం ఆ కోలో ఒంటరిగా ఉన్న ఆమె దగ్గరకు ఓ యువకుడు వచ్చి ఆమెను పట్టుకొని అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. అతడి నుంచి తప్పించుకునే ప్రయత్నంలో నడుస్తున్న రైలు నుంచి ఆమె బయటకు దూకేసింది. కొంపల్లి సమీపంలోని రైలు బ్రిడ్జి వద్ద పడిపోవడం తో గాయపడి ఉన్న ఆమెను గుర్తించిన స్థానికులు 108కు ఫోన్ చేసి సమాచారం అంది ంచారు. అక్కడికి చేరుకున్న సిబ్బంది ఆమెకు ప్రథమచికిత్స చేసి మెరుగైన చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. బయటకు దూకడంతో బాధితురాలి పళ్లు ఊడిపోయా యి. బాధితురాలి వద్ద నుంచి స్టేరికా ర్డు చేసిన పోలీసులు కేసు నమోదు చేసుకు ని దర్యాప్తు చేస్తున్నారు.

**బాధితురాలికి నేతల మద్దతు:** ఈ వార్త విని దిగ్భ్రాంతికి గురైనట్లు ఎక్స్ వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. బాధితురాలికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎంఎంటీఎస్ రైలులో ఉద్యోగినిపై అత్యాచారయత్నం ఘటన తెలంగాణ సమాజాన్ని కలిచివేసింది అని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ఎంఎంటీఎస్ రైలులో యువతిపై అత్యాచారయత్నం ఘటన పట్ల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా బాధితురాలిని రైల్వే ఎస్పీ చందనదీప్తి, మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి లు పరామర్శించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పో ప్రభుత్వ నిఘా వైఫల్యమే కారణమని ఆరోపించారు. శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. అందాల పోటీలు నిర్వహించడం కాదని, మహిళలకు రక్షణ కల్పించాలన్నారు. రాష్ట్రంలో మహిళ పట్ల చిన్న చూపు ఉందన్నారు. దేశంలోనే అతిపెద్ద కామండ్ కం ఉన్న మ రా ఇలాంటి ఘటనలు జరగడం బాధాకరం అన్నారు. బాధితురాలికి సూపర్ స్పె తరహాలో నాణ్యమైన వైద్యం అందించాలని, నిందితున్ని పట్టుకుని కఠినంగా శిక్షించాలని పోలీసులను కోరారు.

# అంబేడ్కర్‌ను, రాజ్యాంగాన్ని అవమానించడమే బీజేపీ లక్ష్యమా ?

### ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి

### జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్‌లో సన్నాహక సమావేశంలో పరమేశ్వర్‌రెడ్డి




ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌ను, భారత రాజ్యాంగాన్ని అవమానించడమే లక్ష్యంగా దేశంలో బీజేపీ పని చేస్తోందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బాధ్యుడు మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ, దాని అనుబంధ సంస్థల దాడులను తిప్పి కొట్టి రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ అంబేడ్కర్‌ను గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ ను "అవమానించేలా" పార్లమెంటులో హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు రాజీనామా చేయాలని ఒత్తిడి చేస్తూ కాంగ్రెస్ కేంద్ర పెద్దలు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఏఐసీసీ, తెలంగాణ కాంగ్రెస్ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ,ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆదేశానుసరం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని 5 అసెంబ్లీ నియోజకవర్గాల సన్నాహక సమావేశం సోమవారం బాలానగర్ లో సామ్రాట్ హోటల్ జరిగింది. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా ఉప్పల్ నియోజకవర్గం కో ఆర్డినేటర్ గా శోభారాణి తదితరులు మాట్లాడారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ పరమేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ.. జనవరి 3న ప్రారంభించబడిన ఈ ప్రచారం జనవరి 26, 2026న అంబేద్కర్ జన్మస్థలమైన మధ్యప్రదేశ్‌లోని మోవ్‌లో రాజ్యాంగం మరియు గణతంత్రం యొక్క 76 సంవత్సరాల జ్ఞాపకార్థం 'సంవిధాన్ బచావో రాష్ట్రీయ పాదయాత్ర'తో జరిగే గొప్ప ర్యాలీతో ముగుస్తుంది అని చెప్పారు. దేశ చరిత్రలో చెరగని ముద్ర వేసిన మహాత్మా గాంధీ, బాబాసాహెబ్ అంబేద్కర్, జవహర్‌లాల్ నెహ్రూ వంటి జాతీయ నాయకులను "కించపరచటానికి" బిజెపి నాయకత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రధాన మంత్రి ఈ విషయంలో జోక్యం చేసుకొని హోం మంత్రితో క్షమాపణ చెప్పిస్తారని మేము ఆశించామని.. కానీ ప్రధాని అమిత్ శా కి మద్దతు ఇచ్చి అంబేద్కర్ ని అవమానించడంలో భాగస్వామి అయ్యారు" అని ఆరోపించారు. ఈ కార్యక్రమం లో జిల్లా సీనియర్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ,కోర్డినేటర్ ఫాయిమ్ వజ్రేష్ యాదవ్ ,భూపతి రెడ్డి ,కోలన్ హనుమంత్ రెడ్డి గారు బండి రమేష్ గారు ,సత్యం శ్రీరంగం ఉప్పల్ నియోజకవర్గ అన్ని డివిజన్ల అధ్యక్షులు పాల్గొన్నారు.



## లాపరోస్కోపిక్ సర్జన్‌గా డా.కొప్పుల రాజశేఖర్ సేవలు ఎనలేనివి

### బీజేపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ చంద్రశేఖర్

కోఠి, మార్చ్ 24 ( వాయిస్ టుడే ) రెండు దశాబ్దాలుగా పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ కొప్పుల రాజశేఖర్ ను ఉస్మానియా మెడికల్ కాలేజ్ వైద్యులు ఘనంగా సన్మానించారు. హైదరాబాద్ కోఠి ఉస్మానియా మెడికల్ కాలేజ్ లోని ఆలూమిని బిల్డింగ్ లో జరిగిన సన్మాన కార్యక్రమంలో జూనియర్ డాక్టర్స్ , సీనియర్ డాక్టర్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ చంద్రశేఖర్ , స్పోక్స్ పర్సన్ రాణి రుద్రమదేవి పాల్గొని , డాక్టర్ కొప్పుల సేవలను కొనియాడారు. జనరల్ ఫిజిషియన్ , లాపరోస్కోపిక్ సర్జన్ గా రోగులకు సేవాలందించడంతో పాటు... సామాజిక స్పృహతో వివిధ కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయమని అన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణతో పాటు సామాజిక బాధ్యతను నిబద్ధతతో పట్టిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ తివారీ బేటీ బచ్చావో , బేటీ పడావో ... మహిళ సాధికారత ప్రాముఖ్యత అనే అంశాలపై సుదీర్ఘ ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేందర్ రెడ్డి , నీరజ పలువురు వైద్యులు పాల్గొన్నారు.




## గిరిజన ప్రాంత ప్రజలకు హోమియో వైద్యంతో మెరుగైన ఫలితాలు సాధించవచ్చు

### – ప్రొఫెసర్ డా. గూడూరు మనోజ

హైదరాబాద్: మార్చ్ 24:( వాయిస్ టూ డే): హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ( హెచ్.ఎం. ఎ.టి ), హిమాయత్ నగర్ మరియు లిహమారా హోమియో గ్రూప్ తో కలిసి జూపల్లి బాలమ్మ ఆడిటోరియంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఆరోగ్య సేవలందించడంలో సమాజానికి చేస్తున్న తెలంగాణకు చెందిన మహిళా హోమియో వైద్యులను సన్మానించారు. కార్యక్రమా నికి అధ్యక్షత వహించిన హెచ్.ఎం.ఎ.టి అధ్యక్షుడు డా. కె.గోపాలకృష్ణ స్వాగతోపాన్యాసం చేయగా ప్రధాన కార్యదర్శి డా.జి.దుర్గాప్రసాద్‌రావు సమాజంలో మహిళల ప్రాధాన్యత గురించి తెలియజేశారు. 'ఆది ధ్వని ఫౌండేషన్' అనుబంధకు రాలు , పాలమూరు యూనివర్సిటీ ఆంగ్ల విభాగాధిపతి మాజీ ప్రొఫెసర్ డా.గూడూరు మనోజ ముఖ్య అతిథి గా విచ్చేసి మహిళా హోమియోపతి వైద్యులను సత్కరించారు. ముఖ్య అతిథి ప్రసంగిస్తూ హెచ్.ఎం. ఎ.టి వారు చేస్తున్న వైద్య సేవలను కొనియాడారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా వైద్యులను గౌరవించడం అభినందనీయం అని , అలాగే గిరిజన ప్రాంత ప్రజలకు హోమియో వైద్య సేవలు అందిస్తే ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని , ఫలితాలు కూడా మెరుగుగా ఉంటాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డా. వేణుగోపాల్ గౌరి , డా.హేమ ప్రభ ,డా.సి.వి.స్వామి , డా.మాణిక్ ప్రభు ,డా.ఎన్.యస్. రఘురాం , డా.గౌతమ్ ఆర్, డా.కె.చాముండేశ్వరి, డా.ఎం.అన్నపూర్ణ, డా.సాయిశృతి, డా.ఇ.శశాంక్ , డా.సారిక ఇతర సీనియర్ ప్రాక్టీషనర్లు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## క్షయ వ్యాధి నివారణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి: రాజ్ కుమార్ రెడ్డి

### రోగులకు కిట్లను పంపిణీ చేసిన భీష్మరాజ్ ఫౌండేషన్

### ఘనంగా ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం



నారాయణపేట, వాయిస్ టుడే: క్షయ వ్యాధి నివారణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి సూచించారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా నారాయణపేట జిల్లా వైద్య, ఆరోగ్య కేంద్రంలో సోమవారం క్షయ వ్యాధి రోగులకు వ్యాధి నివారణకు సంబంధించిన కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణకు ప్రభుత్వంతో పాటు అందరూ కృషి చేయాలని అన్నారు. క్షయ వ్యాధి బారినపడిన వారు ఎప్పటికప్పుడు వైద్యుల సలహాలు తీసుకుంటూ వ్యాధి నయం అయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంతకుముందు రాజ్ కుమార్ రెడ్డిని డి.ఎం.హెచ్.ఓ. డాక్టర్ కె.సౌభాగ్యలక్ష్మి, వైద్యులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాఘవేందర్ రెడ్డి, సూర్యకాంత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ప్రసాద్, అధిక సంఖ్యలో పారామెడికల్ సిబ్బంది, రోగులతో పాటు కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, హన్మంత్, శ్రీనివాస్ రెడ్డి, వై.సంతోష్, నర్సింహులు, ఎం.సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## బొంతపల్లి ఆలయం అభివృద్ధి సంపూర్ణ సహకారం

### ఎంఎల్ఏ గూడెం మహిపాల్ రెడ్డి

గుమ్మడిదల : రాష్ట్రంలోనే ప్రముఖ శైవ క్షేత్రంగా పేరొందిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. దేవస్థానం నవహ్నిక బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని సోమవారం దేవాలయం లో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో ఎమ్మెల్యే జి.ఎం.ఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ పాలకవర్గం, దేవస్థానం పురోహితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారులు ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. గత పది సంవత్సరాల కాలంలో దేవాలయం అభివృద్ధికి తన వంతు సహకారం అందజేశానని గుర్తు చేశారు. భవిష్యత్తులోనూ ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని సంభందిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ప్రతాపరెడ్డి, ఆలయ ఈవో శశిధర్, షేక్ హుస్సేన్, స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్చెరు : ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ గ్రామంలో గల శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం వార్షికోత్సవ కార్యక్రమంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన దేవాలయాల నిర్మాణాలకు సహకారం అందిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ దైవభక్తిని పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, దశరథ్ రెడ్డి, నరేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, చిన్న రాములు, గ్రామ పుర ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ప్రజలు మహిళలు పాల్గొన్నారు.



## ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం: దరువు అంజన్న

### పేద విద్యార్థులకు సైకిల్ల పంపిణి

కుత్బుల్లాపూర్ మార్చ్ 24(వాయిస్ టుడే): సామాజిక సేవే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ కుత్బుల్లాపూర్ మండల్ గాజులరామారంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఓయూ జేఏసీ నేత కాంగ్రెస్ పార్టీ నాయకులు దరువు అంజన్న మాట్లాడుతూ స్వార్థపూరితమైన నేటి సమాజంలో ఇటువంటి ఫౌండేషన్ ఒకటి ఏర్పాటు చేసి సామాజిక సేవ చేస్తున్న ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ సభ్యులను అభినందించారు, చదువుకోవాలన్న కోరిక ఉన్న వారి ఆర్థిక ఇబ్బందుల వల్ల చాలామంది విద్యార్థులు మధ్యలోనే చదువు వదిలేస్తున్నారని, గత తెరాస ప్రభుత్వం సైతం సర్కారు బడులను ప్రోత్సాహం చేయకుండా కార్పొరేట్ విద్య సంస్థలను ప్రోత్సహించడం శోచనీయమన్నారు, ఇప్పుడు ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేద విద్యార్థులకు న్యాయం జరిగేలా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేస్తుందని అన్నారు,

ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ సభ్యులు ఆంజనేయులు మాట్లాడుతూ ఇలాంటి సేవలు భవిష్యత్తులో ఇంకా చేస్తామని అన్నారు, చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యను కష్టమైన ఇష్టంగా చదవాలని అన్నారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ మాట్లాడుతూ ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ వారు మా యొక్క విద్యార్థుల ప్రతిభను గుర్తించడం సంతోషం అన్నారు, అమెరికా లొ ఉంటున్న గుడిపాటి హరిప్రసాద్ ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయం అన్నారు, విద్యలో ముందంజలో రాణిస్తున్న రాధికా, శ్రీజ, ఐశ్వర్యలకు, సైకిళ్ళు పంపిణి చేసారు, ఈ కార్యక్రమం లొ ఉపాధ్యాయులు రమాదేవి,రాజశేఖర్ ట్రస్ట్ సభ్యులు ఆశలత పాల్గొన్నారు.



## చిల్కానగర్ డివిజన్ బీరప్ప గడ్డ లోనీ స్మశాన వాటికను మోడల్ వైకుంఠధామంగా తీర్చిదిద్దుతాం

### – ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– చిల్కానగర్ డివిజన్ బీరప్ప గడ్డ లో ఉన్న స్మశాన వాటికని మోడ్రన్ వైకుంఠధామం గా తీర్చిదిద్దాలని ఉప్పల్ ,బీరప్ప గడ్డ గౌడ సంఘం కులస్తులందరూ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ని వారి కార్పొరేటర్ కార్యాలయంలో కలిసి వినతి పత్రం సమర్పించారు, అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ తో కలిసి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ని వారి నివాసంలో కలిసి గౌడ కులస్తులు లక్ష్మారెడ్డి కి వినతి పత్రం ఇచ్చారు. అనంతరం గౌడ కులస్తులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గారితో మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ లో నీ అన్ని స్మశాన వాటికలు మోడరన్ గ్రేవ్ యార్డ్ గా తీర్చిదిద్దారని అభినందిస్తూ, బీరప్ప గడ్డ స్మశాన వాటికలో కనీస వసతులు లేవని ఎవరైనా చనిపోతే చనిపోయిన వ్యక్తిని పెట్టడానికి దింపుడు గాలెం లేదని, భూమిపైన పెట్టుకొని కార్యక్రమం చేపడుతున్నామని స్నానాల గదులు లేక మహిళలు చాలా ఇబ్బంది పడుతున్నారని అదేవిధంగా బర్నింగ్ యూనిట్ లాంటి కనీస సౌకర్యాలు సరిగ్గా లేవని వాపోయారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వారితో మాట్లాడుతూ కచ్చితంగా వీలైనంత త్వరలో బీరప్ప గడ్డలోని స్మశాన వాటికని మోడల్ వైకుంఠధామంగా తీర్చిదిద్దుతాననీ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, ఉప్పల్ మరియు బీరప్ప గడ్డ గౌడ సంఘం కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## సెహరీ కార్యక్రమం నిర్వహించిన కార్పొరేటర్ బాబా ఫసిఉద్దీన్

జూబ్లీహిల్స్ 24 మార్చ్ (వాయిస్ టుడే) : బోరబండలోని రంజాన్ మాసం నడుస్తున్న నేపథ్యంలో సాహెరి (అన్నదానం) కార్యక్రమం మాజీ డిప్యూటీ మేయర్ స్టాండింగ్ కమిటీ మెంబర్ బాబా ఫసిఉద్దీన్ ఆధ్వర్యంలో ఎన్ఆర్ఆర్ పురం సైట్-1, బొరబండలో ప్రతిరోజు నిర్వహిస్తున్నారు...ఈ 23 వ రోజు ప్రఖ్యాత యూట్యూబర్ "కిరాక్ కాలా" అలియాస్ ప్రియా రెడ్డి ఈ సేహరిని సందర్శించి, గత 10 సంవత్సరాలుగా ఈ సెహరి కార్యక్రమం నీర్వయించడం పట్ల, ప్రతి రొజు 500 మందికి పైగా ఆహారాన్ని ఏర్పాటు చేస్తునందున మహమ్మద్ బాబా ఫసీయుద్దీన్ మంచి కార్యక్రమం చేపడుతున్నారు అని పెర్కొన్నారు.అనంతరం హబీబా సుల్తాన గారి తో కలిసి రంజన్ తోఫా లను పంపిణి చేయడం జరిగింది.

## సీఎం సహాయ నిధి చెక్ అందచేత

రాజేంద్ర నగర్.. 24 మార్చ్(వాయిస్ టుడే): మణికొండలోని 32 వేల రూపాయల సీఎం సహాయనిది చెక్కు బొక్క గోవర్ధన్ రెడ్డి బాధితురాలకు అందించారు.. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ చైర్మన్ తలారి మల్లేష్ , నర్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్ , ఎస్సీ సెల్ పి సి సి వైస్ చైర్మన్ , రామకృష్ణ రెడ్డి , నరేష్ గ, జై రాజ్ , శ్రీరాములు , గంగాధర్, శ్రవణ్ మహాదేవ్ అప్పు. శివగంగ తదితరులు పాల్గొన్నారు.





## విద్యుత్ శాఖ కార్యాలయంను ముట్టడించిన సేవాలాల్ సంక్షేమ సంఘం సభ్యులు



కంటోన్మెంట్, మార్చి 24 (వాయిస్ టుడే ప్రతినిధి): దేవరయాంజాల్ లో గత 15 సంవత్సరాలుగా నివసిస్తున్న తమకు కనీస మౌలిక వసతులైన విద్యుత్,మంచి నీటి సౌకర్యాన్ని కూడా కల్పించడం లేదంటూ దేవరయంజాల్ సేవాలాల్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరసనకు దిగారు. ఎన్నో సంవత్సరాలుగా దేవరయంజాల్ లో నివసిస్తున్న 800 నిరుపేద కుటుంబాలకు విద్యుత్ సరఫరా కూడా అందించడం లేదంటూ తిరుమలగిరిలోని మేడ్చల్ సర్కిల్ విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన చేపట్టారు. పదవ తరగతి ఇంటర్మీడియట్ చదువుతున్న తమ పిల్లలకు కరెంటు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే తమకు విద్యుత్తు సరఫరా అందించాలని కోరుతూ మేడ్చల్ సర్కిల్ ఎస్ ఈ రవికుమార్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. నిరుపేద కుటుంబాలకు మద్దతుగా మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ హాజరై మేడ్చల్ సర్కిల్ ఎస్ ఈ రవికుమార్ ను కలిసి నిరుపేద కుటుంబాలకు విద్యుత్ సరఫరాను అందించాలని కోరారు, ఇదే విషయమై రవికుమార్ మాట్లాడుతూ దేవాలయ భూములలో నివాసం ఉంటున్న వారికి విద్యుత్ సరఫరా నిలిపివేసినట్లు దేవాదాయ శాఖ తో మాట్లాడిన అనంతరం విద్యుత్ సరఫరా పునరుద్ధరించే విషయాన్ని ఆలోచిస్తామని ఆయన చెప్పినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవరాంజాల్ సేవాలాల్ సంక్షేమ సంఘం అధ్యక్షులు పూల్ సింగ్ నాయక్, ఉపాధ్యక్షులు శ్రీను నాయక్, ఇతర సభ్యులు నాను నాయక్ శ్రీను నాయక్, బి శీను నాయక్ కే మున్నా నాయక్,కిషోర్ నాయక్, ఆర్ విష్ణు నాయక్ రాజు నాయక్, లాలు నాయక్ హరిలాల్ నాయక్, సాంబమూర్తి, మిగతా తండావాసులు మరియు మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీ వీరభద్ర స్వామి వారి కళ్యాణోత్సవంలో పాల్గొన్న కాట సుధా శ్రీనివాస్ గౌడ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు : గుమ్మడిదల మండలం బొంతపల్లి గ్రామంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన కల్యాణ మహోత్సవం లో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాట సుధా స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి, భక్తులతో కలిసి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు అనంతరం మాట్లాడుతూ భక్తుల నమ్మకంతో ఆలయ మహోత్సవాలు ఎంతో వైభవంగా జరుగుతున్నాయని, ప్రజలంతా సుఖశాంతులతో అష్టైశ్వర్యాలతో సంపదలతో అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కమిటీ సభ్యులు పుర ప్రముఖులు గ్రామ ప్రజలు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ శ్రీ శ్రీ పలుగుమిది నల్లపోచమ్మ అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న కాట సుధా శ్రీనివాస్ గౌడ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు : సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం, శేర్ ఖాన్ పల్లి పల్లి గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ పలుగుమిది నల్లపోచమ్మ దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా కాట సుధా శ్రీనివాస్ గౌడ్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కాట సుధా ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోఆలయ కమిటీ సభ్యులు పుర ప్రముఖులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దిల్ కుష్ నగర్ ఓపెన్ నాలాలో డీసిల్టింగ్ పనుల పర్యవేక్షణ

### కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

కూకట్‌పల్లి, మార్చ్ 24(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధి దిల్ కుష్ నగర్ లో నగర్ ఓపెన్ నాలాలో జరుగుతున్న డీసిల్టింగ్ పనులను పర్యవేక్షించిన బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ ఆశ మరియు అసిస్టెంట్ ఏఈ డోర కవితతో పాటు బీఆర్ఎస్ బాలానగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖాజా స్థానిక అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ ఖాదర్, హుస్సేన్ మాజీ అధ్యక్షులు షేక్ కరీముల్లా బీఆర్ఎస్ పార్టీ దిల్ కుష్ నగర్ సాగర్ అధ్యక్షులు సయ్యద్ సలీం తో పాటు స్థానిక నాయకులు స్థానికులు పాల్గొన్నారు.

# గీతంలో ఈనెల 27న ప్రతిష్టాత్మక టెడ్ఎక్స్

### హాజరు కానున్న మాజీ మంత్రి పళ్లంరాజు, సౌరబ్ శుక్లా, అటికా, రథిన్ రాయ్, సుబ్బు

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు : మరో ప్రతిష్టాత్మక కార్యక్రమం టెడ్ఎక్స్ కి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ ప్రాంగణం వేదిక కానుంది. గీతం విద్యార్థిని దీక్షితా చెల్లాపిల్ల టెడ్ఎక్స్ గీతం హైదరాబాద్-2025 నిర్వహణ కోసం అనుమతి పొందినట్టు స్టూడెంట్ లైఫ్ డైరెక్టరేట్ సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించింది. 'మార్పుకు ఉత్ప్రేరకాలు' ఇతివృత్తంగా నిర్వహిస్తున్న ఈ టెడ్ టాక్స్ లో విభిన్న రంగాలకు చెందిన అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులు పాల్గొని, తమ ఆలోచనలను విద్యార్థులతో పంచుకోనున్నట్టు తెలియజేశారు.



అనుభవజ్ఞుడైన విధాన రూపకర్తగా పేరొందిన కేంద్ర మానవ వనరుల అభివృద్ధి, రక్షణ శాఖల మాజీ మంత్రి ఎం.ఎం.పళ్లంరాజు ఈ కార్యక్రమంలో పాల్గొని, నాయకత్వం, విద్యా విధానం, పాలనలపై ఆలోచించదగిన దృక్పథాలను పంచుకోనున్నారు. న్యూస్ మొబైల్ వ్యవస్థాపకుడు, ఎడిటర్-ఇన్-చీఫ్, పరిశోధనాత్మక జర్నలిస్టు, గ్లోబల్ ఫ్యాక్ట్-చెకర్ సౌరబ్ శుక్లా -జర్నలిజం, తప్పుడు సమాచారం, డిజిటల్ మీడియా విప్లవాలు గురించి వివరిస్తారు. ప్రముఖ పాత్రికేయురాలు అటికా అహ్మద్ ఫరూకి - ప్రజల అవగాహనను రూపొందించడం, అర్థవంతమైన మార్పు వైపు నడిపించడంలో మీడియా శక్తిపై చర్చించనున్నారు.

ప్రఖ్యాత ఆర్థికవేత్త, భారతదేశ 13వ ఫైనాన్స్ కమిషన్ సలహాదారు డాక్టర్ రథిన్ రాయ్ ఐ- ఆర్థిక పరివర్తన, విధాన రూపకల్పన, స్థిరమైన వృద్ధి వ్యూహాలను వివరిస్తారు.

ది లెర్నింగ్ కర్వ్ ఫౌండేషన్ సహ వ్యవస్థాపకుడు, ముఖ్య కార్యనిర్వహణాధికారి సుబ్బా పరమేశ్వరన్ విద్య, విద్యార్థుల అభివృద్ధిని మార్చడంలో భావోద్వేగ మేధస్సు యొక్క కీలక పాత్రపై ప్రముఖంగా చర్చించనున్నారు. సినిమా, జర్నలిజం, రాజకీయాలు, క్రీడలు, డిజిటల్ ప్రభావంతో తమ అనుభవాలను పంచుకోనున్న ప్రముఖుల ప్రసంగాలు గీతం టెడ్ఎక్స్ ఆలోచించదగిన అనుభవాన్ని అందించగలదని ఆశిస్తున్నట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఆకర్షణీయమైన సంభాషణలు, శక్తివంతమైన కథలు, భవిష్యత్తును రూపొందించే మార్గదర్శక ఆలోచనలకు బాటలు వేయగలవని వారు అభిలషిస్తున్నారు. ఈ ఉత్సాహభరిత కార్యక్రమంలో పాల్గొని, ఆయా అంశాలపై అవగాహనను ఏర్పరచుకోవాలని విద్యార్థులకు స్టూడెంట్ లైఫ్ డైరెక్టరేట్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.





## రామచంద్రపురంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అబ్దుల్ గని ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు : పఠాన్ చెరు నియోజకవర్గ, రామచంద్రపురం పట్టణంలో అబ్దుల్ ఘని నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎంఎల్సీ విజయశాంతి తెలంగాణ ఇండస్ట్రియల్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాలి అనిల్ కుమార్, స్వాగతించిన ముస్లిం సోదరులు . ప్రార్థన అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రంజాన్ పండుగను ముస్లిం కుటుంబాలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరుకుంటున్నా.అల్లా దీవెనలు ప్రజలకు పుష్కలంగా ఉండాలని ప్రార్థిస్తున్నా.. ఇఫ్తార్ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించిన అబ్దుల్ ఘని ముస్లిం సోదరులకు, ప్రత్యేక ధన్యవాదాలు. ముస్లిం కుటుంబాలకు పేరుపేరున నా ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు అబ్దుల్ గని మరియు వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్సీ విజయశాంతి నిర్మల జగ్గారెడ్డి, గాలి అనిల్ కుమార్, కార్పొరేటర్ పుష్ప నాగేష్ యాదవ్ మరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ముస్లిం మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కలిసిన హజ్ కమిటి మెంబెర్ మహమ్మద్ ముజీబుద్దీన్



కూకట్‌పల్లి, మార్చ్ 24(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను తెలంగాణ రాష్ట్రం మైనారిటీ కో - ఆర్డినేటర్, తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటి మెంబెర్ మహమ్మద్ ముజీబుద్దీన్ తో కలిసి మర్యాద పూర్వకంగా కలిసిన కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ఎండీ నయీమ్ మరియు కూకట్ పల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఎండీ మోసిన్ తదితరులు పాల్గొన్నారు.



## ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు

### కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్
### బిఆర్ఎస్ కార్పొరేటర్ ముద్ద నరసింహ యాదవ్

కంటోన్మెంట్, మార్చ్ 24 (వాయిస్ టుడే ప్రతినిధి): రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఓల్డ్ బోయిన్ పల్లి షేర్ గల్లి ఫాతిమా మసీదు సమీపంలో ఆల్తాఫ్ రాజా టిమ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్, కూకట్ పల్లి కాంగ్రెస్ ఇన్చార్జి బండి రమేష్, ఓల్డ్ బోయిన్ పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహా యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మక్కల నర్సింగ్ లు హాజరయ్యారు. పళ్ళు ఫలాలతో ఉపవాస దీక్షను విరమింపజేసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసం నేపథ్యంలో ముస్లింలు నెల రోజులపాటు ఉపవాసాలు పాటించడం గొప్ప విషయం అని అన్నారు. మతసామరస్యానికి ప్రతీకగా పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు ఉపవాసాలు చేస్తారని అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో సయ్యద్ ఇజాజు బాయ్, మిరాజ్, షరీఫ్, బుర్రి యాదగిరి, ఇలియాజ్ బెగ్, నదీమ్ పటేల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దండగులు యాదగిరి, రాజేందర్, అస్లాం, మల్లికార్జున యాదవ్, అంజద్ భాయ్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బొంతపల్లి వీరభద్రస్వామి దర్శించుకున్న పట్లోళ్ల ఆదిత్య రెడ్డి



గుమ్మిడిదల : బొంతపల్లి వీరభద్రస్వామి బ్రహ్మోత్సవంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రోటోకాల్ చైర్మన్ డాక్టర్ పట్లోళ్ల ఆదిత్య రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదిత్యరెడ్డి మాట్లాడుతూ...బొంతపల్లి వీరభద్ర స్వామి సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం బొంతపల్లి వీరన్నగూడెం గ్రామంలో వెలిసిన భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయానికి వందల సంవత్సరాల చరిత్ర ఉన్నదనీ అన్నారు. ఉత్సవాలకు చుట్టుపక్కల జిల్లాల నుంచే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని అన్నారు. సంగారెడ్డి, పటాన్‌చెరువు నుంచి ఆలయానికి బస్సు సౌకర్యం కలదనీ, భక్తులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భక్తులు వీరభద్ర స్వామివారి ప్రజలపై ఆశీర్వాదం ఉండాలని తమ కోరికలను తీర్చగలడని నమ్ముతారనీ, నూతన వధూవరులు ఆలయ దేవతలకు జుట్టు, బియ్యం, దీపం మరియు బిల్వపత్రిని సమర్పించి ఆశీస్సులు పొందుతారనీ అన్నారు. బొంతపల్లి వీరభద్ర స్వామి ఆలయంలో జరిగే ముఖ్యమైన పండుగలలో ఒకటి వార్షిక బ్రహ్మోత్సవం (రథోత్సవం)పగటిపూట, దేవతలను అందంగా అలంకరించబడిన రథాలపై గొప్ప ఊరేగింపుగా తీసుకువెళతారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ప్రజలు మరియు పట్టోళ్ల ఆదిత్య రెడ్డి యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సాధ్యమైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తాం

## ఎమ్మెల్యే ముఠా గోపాల్.....



సికింద్రాబాద్ మార్చ్ 24 వాయిస్ టుడే ప్రతినిధి : డివిజన్ లోని సమస్యల పై స్థానికుల ఫిర్యాదు మేరకు సమస్యలను పరిష్కరించే దిశగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ సోమవారం రోజు రాంనగర్ డివిజన్ రిసాల కుర్షిద్ లో జిహెచ్ఎంసి, జలమండలి అధికారులతో కలిసి పర్యటించారు. స్థానికులను పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గిల్కొండ చౌరస్తా నుండి రిసాల కుర్సిద్ మజీద్ వరకు సీసీ రోడ్డు, ముస్లిం స్మశానంలో స్ట్రీట్ లైట్స్, మెస్పాచర్చి లైన్, అంబేద్కర్ నగర్ పలు ప్రాంతాలలో డ్రైనేజీ, మంచి నీటి పైప్ లైన్ వేయాలని, సీసీ రోడ్డు వేయాలని, వీధిలైట్స్ రావడం లేదని ప్రజలు ఎమ్మెల్యే ముఠా గోపాల్ దృష్టికి తేవడంతో సంబంధిత విభాగాల అధికారులకు సమస్యలను పరిష్కారించాలని ఆదేశాలుస్తూ సాధ్యమైనంత త్వరగా సమస్యలను పరిష్కారిస్తామని చెప్పారు బస్తీ వాసులకు, ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యూఎస్ డిప్యూటీ జనరల్ మేనేజర్ మోహన్ రాజు, మేనేజర్ శివసాయి, సూపెర్వైజర్ గౌస్, జిహెచ్ఎంసి డి.ఈ. గీత, ఏ.ఈ మురళి, ఇతర సిబ్బంది, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు టీ.శంకర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి మన్నె దామోదర్ రెడ్డి, ముచ్చకుర్తి ప్రభాకర్, ముక్తార్ హుస్సేన్,ముదిగొండ మురళి, ఎర్రం శేఖర్, ప్రవీణ్ ముదిరాజ్, ఇలామ్ హుస్సేన్, పూస గోరక్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# బోద్ధ గయా యాక్ట్ 1949 నీ సవరించాలి: మహేశ్వర రాజ్

సికింద్రాబాద్ మార్చ్ 24 (వాయిస్ టుడే ప్రతినిధి) : బోద్ధ గయా యాక్ట్ 1949 ని సవరించాలని, కమిటీలో చైర్మన్ ను, సభ్యులను బుద్ధిష్టులను మాత్రమే ఉండేలా యాక్టును సవరించాలని ఆల్ ఇండియా కన్ఫర్మేషన్ ఆఫ్ ఎస్సీ,ఎస్టీ,బిసి మైనారిటీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు మహేశ్వర రాజ్ ప్రధానమంత్రి కి డిమాండ్ చేశారు. మహేశ్వర రాజు ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్ డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం రోజు వివిధ సంఘాలు కలిసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రామ జన్మభూమి మందిరము తిరుపతి మందిరంలో ఎలాగైతే హిందువులే ఉంటారో, గోవాలోని చర్చిలో క్రిస్టియన్లు, ఢిల్లీ జామా మజీద్ లో ముస్లింలు, పంజాబ్లోని గురుద్వారాలో సిక్కులు ఉంటారో అలాగే బౌద్ధ గయా మహా బోధి బుద్ధ విహారంలో కూడా బుద్ధిష్టు లు మాత్రమే ఉండాలని వారు డిమాండ్ చేశారు. రాజ్యసభ ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే బుద్ధిష్ట్ కాబట్టి వారు ప్రత్యేకంగా చొరవ చూపి బౌద్ధ గయా టెంపుల్ యాక్ట్ టైటిల్ 1949 ని బౌద్ధ గయా మహా బోధి బుద్ధ విహార యాక్ట్ 2025 గా మార్చాలని, కమిటీలో నలుగురు బుద్ధిష్టు ఐదుగురు హిందు మతస్తులు ఉండాలనీ దానితో పాటు గా చైర్మన్ హిందూ మతానికి చెందినవారు ఉండాలని సెక్షన్ 3 లో నిబంధనలు ఉన్నాయో వాటిని మార్చాలని డిమాండ్ చేశారు. ఈ అంశాన్ని పార్లమెంటులో లేవనెత్తి, బిల్లు పాస్ అయ్యేలా కృషి చేయాలని కోరారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో బుద్ధ విగ్రహాలు పెట్టి బుద్ధిజాన్ని తెలుగు ముఖ్యమంత్రులు గౌరవించా రో అలాగే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు కూడా అసెంబ్లీలో తీర్మానం చేసి బోద్ధ గయా మహాబుద్ధ విహార యాక్ట్ సవరించాలి అని అసెంబ్లీలో తీర్మానం చేసి ప్రధానమంత్రి కి పంపించాలని కోరారు. బుద్ధుడు అంటే సమానత్వం మానవత్వం సైన్స్ అండ్ టెక్నాలజీ కాబట్టి బాబా సాహెబ్ అంబేద్కర్ బౌద్ధాన్ని స్వీకరించారు అనే విషయం అందరూ గుర్తుంచుకోవాలని చెప్పారు. మన పిల్లల భవిష్యత్తు మెరుగుపడాలంటే మూఢనమ్మకాలు కాకుండా సైన్స్ అండ్ టెక్నాలజీ వైపు అంటే భగవాన్ బుద్ధుడు సూచించినట్టు మన పిల్లలను ఎలాన్ మాస్కుల ను తయారు చేయడానికి మనమందరం బుద్ధ తత్వశాస్త్రం పాటించాలని కోరారు. పార్లమెంట్లో మహాబౌద్ధ విహార యాక్ట్ బిల్లు పెట్టి పాస్ చేయకపోతే యావత్ భారతదేశమే కాకుండా ప్రపంచ దేశాలు కూడా ఉద్యమంలో పాల్గొంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి దయానంద, కృష్ణ గౌడ్, మార్వాడి సుదర్శన్, డాక్టర్ భద్ర, అనిల్ కుమార్ సుధాకర్ రులు పాల్గొన్నారు.





## ఘనంగా కోదండరాముడి 3వ వార్షికోత్సవ వేడుకలు

### పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ

కూకట్‌పల్లి, మార్చ్ 24(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంషిగుడ శిల్ప బృందావనంలోని శ్రీ కోదండరామస్వామి దేవస్థానం మూడవ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన సీతరాముల కల్యాణం వేడుకలకు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం మూడవ వార్షికోత్సవం వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో ప్రత్యేక యాగాలు, యజ్ఞాలు, స్వామి వారి కల్యాణం, బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు కన్నుల పండుగగా కల్యాణం జరుపుకోవడం జరుపుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, శిల్పాబృందావనం కాలనీ వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## టీబీ నిర్మూలనకు ప్రజలకు ప్రభుత్వం అవగాహన కల్పించాలి

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లిబీ మార్చ్ 24(వాయిస్ టుడే): ప్రపంచ టిబి డే దినోత్సవం సందర్భంగా రాందేవ్ రావు హాస్పిటల్లో సోమవారం టిబి అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల్లో టీబీ వ్యాధిపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ఎక్కువగా పేద ప్రజల్లో టీబీ లక్షణాలు తెలుసు కోలేకపోతున్నారు - టీబీ నిర్మూలనకు ప్రభుత్వం కూడా సహరించాలన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులతో ర్యాలీ తీస్తూ టీబీ అవగాహన కల్పించిన విద్యార్థులు వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమములో బాలాజీ నగర్ కార్పొరేటర్ శిరీష బాబు రావు,వెంకటేష్, డిఏంహెచ్ఓ ఉమ గౌరీ, ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీదేవి, పద్మావతి , మమతా, మౌనిక, శ్రావణ్, శోభరాజ్, కమలాకర్, యోబు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి




సికింద్రాబాద్ మార్చ్ 24 (వాయిస్ టుడే ప్రతినిధి): మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలనీ, ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం రూ.10,000/-లు వేతనం అమలు చేయాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథక కార్మికుల యూనియన్ (సిఐటియు) ఈ మేరకు యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం రోజు ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వై స్వప్న, ప్రధాన కార్యదర్శి ఎస్ వి రమ మాట్లాడుతూ.... మధ్యాహ్న భోజన నిర్వహణలో పనిచేస్తున్న మహిళలంతా అట్టడుగు వర్గాలకు చెందినవారనీ, వారికిచ్చే వేతనం చాలా తక్కువని, అది కూడా నెలల తరబడి పెండింగ్లో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు కావస్తున్నా నేటికీ హామీలను నెరవేర్చలేదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 8 నెలల నుండి కోడిగుడ్ల బిల్లులు, 3 నెలల వేతన బకాయిలు ఉన్నాయనీ, బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. ఒకపక్క వారానికి 3 కోడిగుడ్లు పెట్టాలని కార్మికుల పై అధికారులు ఒత్తిడి చేస్తున్నారని, ప్రభుత్వం గుడ్డు కిచ్చే బడ్జెట్తో రెండు గుడ్లు కూడా రావట్లేదని, పైగా 3 గుడ్లు పెట్టాలంటే ఎలాగని, గతంలో పెట్టిన వాటికి 8 నెలల నుండి బిల్లులు పెండింగ్లో ఉంటే కార్మికులు ఎంతకాలం అప్పులు చేసి పెడతారనీ ప్రశ్నించారు. వంటకు అవసరమైన గ్యాస్ ను ప్రతి పాఠశాలకు ఉచితంగా సరఫరా చేయాలని, అంగన్వాడీ కేంద్రాలకు గ్రుడ్లను సరఫరా చేస్తున్నట్లుగానే ప్రభుత్వం నేరుగా పాఠశాలలకు సరఫరా చేయాలని కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2025 మార్చి బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా కార్మికుల వేతనం పెంపుకై బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు సిఐటియు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జాతీయ మానవ హక్కుల సంఘం ఇన్చార్జిగా నియమతులైన బుర్రన్ బాబు

### అసోసియేషన్ అధ్యక్షులు నాగేష్ శాలువాతో సత్కారం



కూకట్‌పల్లి, మార్చ్ 24(వాయిస్ టుడే): జాతీయ మానవ హక్కుల సంఘం (ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్) కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమతులైన బుర్రన్ బాబుకు గాజుల రామారం డివిజన్ బాలయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నాగేష్ శాలువాతో సత్కరించారు. అనంతరం బుర్రన్ బాబు మాట్లాడుతూ ప్రజలకు తమ వంతు కృషి చేయడంలో ఎల్లప్పుడూ ముందుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగేష్, క్రాంతి సంపత్, భాస్కర్, నిఖిల్ పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డును రద్దు చేయాలి.. రైతులను ప్రజలను ఆదుకోవాలి



సికింద్రాబాద్ మార్చ్ 24 వాయిస్ టుడే ప్రతినిధి: నల్లవల్లి గ్రామం ప్యారానగర్ డంపింగ్ యార్డ్ను వెంటనే రద్దు చేసి ఈ ప్రాంత రైతులను, ప్రజలను ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తూ సోమవారం రోజు ప్రజాసంఘాల పోరాట వేదిక కన్వీనర్ కే రాజయ్య, గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతన ఇందిరాపార్క్ ధర్నాచౌక్ లో ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, పాలడుగు భాస్కర్, చుక్కా రాములు ఎస్ వీరయ్య, వెంకట్ రాములు హాజరై మద్దతు తెలిపి మాట్లాడారు. ప్రభుత్వం గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ప్యారానగర్ శివారులో 152 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం జిహెచ్ఎంసి డంపింగ్ యార్డు (ఎం.ఎస్.డబ్ల్యు) కు ఎలాంటి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టకుండా డంపింగ్ యార్డ్ నిర్మాణ పనులు జిహెచ్ఎంసి రాంకీ సంస్థకు అప్ప జెప్పిందని, ఇది ప్రజల అభిప్రాయానికి పూర్తి వ్యతిరేక మైనదని, సంగారెడ్డి జిల్లాలో గుమ్మడిదల - హత్నూర మండలాలు, మెదక్ జిల్లాలో నర్సాపూర్, శివ్వంపేట మండలాల ప్రజల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. గుమ్మడిదల, నర్సాపూర్, శివ్వంపేట మండలాలలోని 74 గ్రామాలలో సుమారు 3లక్షల మంది ప్రజలపై డంపింగ్యార్డు ప్రభావం ఉంటుందన్నారు. ఇక్కడి ప్రజలంతా ప్రధానంగా వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని, నిత్యం హైదరాబాద్కు పాలు, కూరగాయలు తీసుకువస్తారన్నారు, వరి, జొన్న పంటలు పండుతాయి. 20కి పైగా గొలుసుకట్టు చెరువులు కుంటలు, భూగర్భ జలాలు పచ్చని పంటలు పాడవుతాయి. హైదరాబాద్కు మంచినీరు అందించే సంగారెడ్డి జిల్లాకు గుండెకాయలాంటి మంజీరనది కాలుష్యం అవుతుందని. ప్రక్కనే 30 చ.కి?మి విస్తీర్ణంలో 7413 ఎకరాల టైగర్ జోన్ అటవీ ప్రాంతం ఉంది. ప్రక్కనే దుండిగల్ ఏయిర్ఫోర్స్ అకాడమి ఉందని, ఇప్పటికే అధికారులు ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్కు డంపింగ్ యార్డుతో ప్రమాధం ఉంటుందని లేఖలు పంపారని చెప్పారు. వణ్యప్రాణులు, పర్యావరణం దెబ్బతింటుండా గాలి, నీరు, భూమి, ప్రకృతి పూర్తిగా కలుషితం అయ్యే ప్రమాదం ఉన్నదని, పాడి పరిశ్రమ దెబ్బతింటుందని, గొర్రె మేకల పెంపకం, వృత్తిదారులు తీవ్రంగా నష్టపోతరన్నారు. ప్రజలు చర్మ, అంటువ్యాదులతో రోగాల భారిన పడే ప్రమాద-ఉంది. పచ్చటిపొలాలు, పశుసంపద నాశనమవుతాయని, పర్యావరణం దెబ్బతింటుందని ఇప్పటికే 13 గ్రామాలలో ప్రజలు గత 49 రోజులుగా నిత్యం ఆందోళనలు చేస్తున్నారన్నారు. ప్రజల అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకుని ప్రజల జీవనానికి, పర్యావరణాని హానికల్గించే డంపింగ్ యార్డును రద్దు చేయాలని, రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెఏసి చైర్మెన్ జైపాల్ రెడ్డి, బి నాగేశ్వరరావు గొల్లపల్లి జయరాజు రామకృష్ణ శేఖర్ మల్లేశం గౌడ్ లతో పాటు నల్లవల్లి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల మూడు బైక్‌లను ఢీ కొట్టిన డీసీఎం.. పలువురికి గాయాలు

సికింద్రాబాద్, మార్చి 24 (వాయిస్ టుడే ప్రతినిధి): నిర్లక్ష్యంగా డ్రైవర్ వాహనాన్ని నడపడం వల్ల డీసీఎం వ్యాన్ వేగంగా వచ్చి పలు వాహనాలను ఢీ కొట్టింది. ఈ సంఘటనలో మూడు బైక్లు ద్వంసం కాగా ఐదుగురికి గాయాలు అయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలిలా ప్రకారం సోమవారం ఉదయం 7 గంటల సమయంలో తార్నాక నుంచి ఉప్పల్ వైపు వెళ్తున్న ఏపీ29%-%డబ్ల్యు 3290 నంబరు గల డీసీఎం అతి వేగంగా వచ్చి, సిగ్నల్ దగ్గర ఆగి ఉన్న మూడు బైక్ లను ఢీ కొట్టిందని, దాంతోపాటు ఫుట్ పాత్ రైలింగ్ ను సైతం ఢీకొనడంతో అది ధ్వంసమైందనీ, ఈ ఘటనలో రెండు బైక్ లపై ఉన్న ఐదుగురు స్వల్పంగా గాయపడ్డారన్నారు. మరో బైక్ నడిపిస్తున్న సాయి కుమార్, అతని తల్లి విజయలక్ష్మికి తీవ్ర గాయాలు అవ్వడం వల్ల వారి ద్దరిని చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించామాన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. డ్రైవర్ నిర్లక్ష్యం వల్లనే ప్రమాదం చోటు చేసుకుందని పోలీసులు తెలిపారు. డ్రైవర్ అతివేగంగా వాహనాన్నినడుపుతూ సిగ్నల్ వద్దకు రాగానే కంట్రోల్ కాక ముందున్న బైక్లను ఢీకొట్టాడని, తరువాత ఫుట్పాత్ను ఢీకొట్టి ఆగిపోయిందని పోలీసులు తెలిపారు. డ్రైవర్ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు అందజేత

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ జివిఆర్

కూకట్ పల్లిబీ మార్చ్ 24(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజక వర్గం కూకట్ పల్లి మడివిజన్ లో నివాసం ఉంటున్న కోడిరెక్కల రామారావు (45) గత కొన్ని సంవత్సరాలుగా కిడ్నీ సమస్యతో నిమ్స్ హాస్పిటల్ లో చేరారు. వారి భార్య రత్న కుమారి కూకట్ పల్లి లోని గొట్టిముక్కల వెంకటేశ్వరరావు కార్యాలయంలో సంప్రదించగా వారికి కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిదికి అప్లై చేశారు. ఈ సందర్భంగా వారికి రూ. 2,50,ల రూపాయల ఎల్ఓసీ పత్రాలు మంజూరు అయ్యాయి. ఈ మేరకు కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ మరియు కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు చేతుల మీదుగా రామారావు భార్య రత్నకుమారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు మేకల రమేష్, శివ చౌదరి, బొట్టు రాజు తదితరులు పాల్గొన్నారు...ఈ సందర్భంగా రత్నకుమారి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బండి రమేష్, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావుకు కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రశ్నార్థకంగా మారిన మహిళల భద్రత

### బిజెపి మహిళా మోర్చా ప్రెసిడెంట్ డాక్టర్ శిల్పారెడ్డి

సికింద్రాబాద్?, మార్చి 24 (వాయిస్ టుడే ప్రతినిధి) : రాష్ట్రంలో మహిళల భద్రత ప్రశ్నార్థంగా మారిందని చెప్పడానికి నడుస్తున్న ఎంఎంటీఎస్? రైలు లో యువతిపై జరిగిన లైంగికదాడి యే తార్కణం అని రాష్ట్ర బీజేపీ మహిళా మోర్చా ప్రెసిడెంట్ డా.శిల్పారెడ్డి విమర్శించారు. సోమవారం ఆమె గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ట్రైన్? బాధితురాలిని పరామర్శించారు. రైలు లోని మహిళా బోగిలో మహిళలకే రక్షణ లేకుండాపోయిందని వాపోయారు. ప్రభుత్వ పెద్దలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలనే ఇలా ప్రతిరోజు చాలా చోట్ల మహిళలపై దాడులు జరుగుతునే ఉన్నాయన్నారు. ప్రభుత్వం ఇప్పటికైన స్పందించి మహిళలపై దాడుల నివారణకు ప్రత్యేక చట్టాలు, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిందితుడిని వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని కోరారు. జిల్లా అద్యక్షులు ద్రాక్షరం అనిత, అనూష, శారద మల్లేశ్?, దిలారి లక్ష్మీ, రాధిక దేశ్? పాండే, సంధ్యాలక్ష్మీ, పాల్గొన్నారు.

**యశోద ఆసుపత్రికి బాధితురాలు:**

కేంద్ర మంత్రులు కిషన్? రెడ్డి, బండి సంజయ్? ల సూచన మేరకు బాధితురాలిని గాంధీ ఆసుపత్రి నుంచి సికింద్రాబాద్ యశోదా ఆసుపత్రికి తరలించినట్లు బీజేపీ మహిళా మోర్చా ప్రెసిడెంట్ డా.శిల్పారెడ్డి తెలిపారు. మెరుగైన చికిత్స కోసం యశోదకు తరలించడానికి బాధితురాలి ఫ్యామిలీ మెంబర్స్? అనుమతి ఇచ్చారని తెలిపారు. ప్రజల కోసం పాటుపడే బీజేపీ అని అన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
మంగళవారం, 25 మార్చి 2025



# డిలిమిటేషన్ ను 25 ఏళ్ళు వాయిదా వేయాలి....

### దేశానికి రెండవ రాజధానిగా హైదరాబాద్ ను చేయాలి...

### దక్షిణాది జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్...

సికింద్రాబాద్, మార్చ్ 24 (వాయిస్ టుడే ప్రతినిధి): దక్షిణాది రాజకీయ ఆస్థిత్వాన్ని దెబ్బతీస్తున్న డిలిమిటేషన్ ను ప్రభుత్వాలు 25 ఏళ్ళు వాయిదా వేయాలని, దేశానికి రెండవ రాజధానిగా హైదరాబాద్ ను వెంటనే ప్రకటించాలని దక్షిణాది జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ఓయూ న్యాయ కళాశాలలో ఆవరణలోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల సంజయ్ ఇతర విద్యార్థి సంఘాల నాయకుల తో కలిసి పూలమాల సమర్పించారు. అనంతరం గాలి వినోద్ కుమార్ మాట్లాడుతూ 1955 లోనే డాక్టర్ అంబేద్కర్ హైదరాబాద్ అన్ని రకాలుగా ఢిల్లీ కంటే మెరుగైన నగరమని, శత్రు దేశాలకు దూరం లో ఉన్న నగరం హైదరాబాద్ అని, రక్షణ పరంగాను, వాతావరణ పరంగా మెరుగైన ప్రపంచ నగరం హైదరాబాద్ అని అన్నారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ లకు దమ్ముంటే ఉత్తరాది పీఎం, హోం మినిస్టర్ల ను ఒప్పించి హైదరాబాద్ ను దేశానికి రెండవ రాజధాని గా ప్రకటించేలా చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో ఉస్మానియా యూనివర్సిటీలో జరుగుతున్న పరిణామాలపై స్పందిస్తూ.. దళితులకు ఇచ్చిన అవకాశాల్ని ఉపయోగించుకుని పది మందికి ఉపయోగపడేలా నిలవాలని, అవకాశాన్ని దుర్వినియోగం చేయరాదని చెప్పుకొచ్చారు. ఓయూ లో నియంత సర్క్యులర్ ను వాపస్ తీసుకొని రాజ్యాంగం విద్యార్థులకు కల్పించిన వాక్ స్వతంత్రాన్ని కాపాడలని, ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ వేల్పుల సంజయ్ లు డిమాండ్ చేశారు.



# మంత్రిచే తెలుగు ఉగాది కాలెండర్‌ల, త్రైత శకం పంచాంగంల ఆవిష్కరణ

(హైదరాబాద్): శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వర్ల దివ్య ఆశీసులతో జూబ్లీ హిల్స్ లో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక ఎల్కతుర్తి కమిటీ వారి ఆధ్వర్యంన త్రైత సిద్ధాంత తెలుగు యుగాది క్యాలెండర్ (త్రైతశకం-47) లను, పంచాంగం ను దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ లో ఆవిష్కరించారు, అనంతరం త్రైత శకం తెలుగు క్యాలెండర్ లను పలువురికి వితరణ చేయడం జరిగింది.కొండా సురేఖ మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు స్వామివారు రచించిన ఈ జ్ఞాన తెలుగు కాలసూచిక లో ఎన్నో భగవద్గీత వచనాలను జోడించి ప్రతి ఒక్కరికి సరళమైన భాషలో అర్థం అయ్యే విధానం గా రూపొందించడం జరిగింది అని వారు అన్నారు..ఈ కాలసూచికలో ఇంకా చాలా విశేషాల్లో భాగంగా దేవాలయం సంప్రదాయాల్లో ఆత్మజ్ఞానం, తెలుగు పండుగల విశిష్టత, మరియు తెలుగు నెలల విశిష్టత, త్రైత సిద్ధాంత భగవద్గీత శ్లోకముల సారముతో పాటు ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు ఉన్న భగవద్గీత యొక్క సారాంశం ఇందులో పొందుపరిచి స్వామివారు రచించడం జరిగింది అన్నారు.

# ఆడుకుంటూ అనంతలోకాలకు!

### ఉపాధిహామీ పనుల దిమ్మె కూలి బాలుడి దుర్మరణం

### కుల్కచర్ల అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో ఘటన



కుల్కచర్ల గ్రామీణ,: అభం శుభం తెలియని ఆ బాలుడు చిరునవ్వులు చిందిన్నా..ఆడుకుంటుండగా ఉపాధిహామీ పనుల్ని సూచించే సిమెంటు దిమ్మె మృత్యువై కబళించింది. ఈ సంఘటన కుల్కచర్ల మండలం, అల్లాపూర్‌తండాలో చోటు చేసుకుంది. విస్లావత్ లక్ష్మణ్, నవనీత దంపతులకు నలుగురు సంతానం( ఇద్దరు కూతుళ్లు, ఇద్దరు కుమారులు). వీరిలో అందరికంటే చిన్న కుమారుడైన సాయితేజ్ (4) స్థానికంగా తండాలోని అంగన్‌వాడీకి వెళుతున్నాడు. ఎప్పటిలాగే సోమవారం ఉదయం వెళ్లాడు. భవనానికి ఆనుకుని నిర్మించిన ఉపాధిహామీ పనిని సూచించే సిమెంటు దిమ్మె దగ్గర ఆడుకుంటుండగా అది కూలి బాలుడి తలపై పడింది. అక్కడే ఉన్న ఆయా సోమ్లీబాయి వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. కుటుంబ సభ్యులు వెంటనే బాలుడిని చికిత్స నిమిత్తం పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. దీంతో తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై సుప్రీంకోర్టు సుమోటోగా విచారణ చేపట్టాలి

### కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టులతో చర్చలు జరపాలి....

### శాంతి చర్చల కమిటీ లో పలువురు వక్తలు.....



సికింద్రాబాద్, మార్చ్ 24 (వాయిస్ టుడే ప్రతినిధి) మావోయిస్టుల నేపం తో ఆదివాసులు జీవించే హక్కు నే హరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై సుప్రీంకోర్టు సుమో టో గా విచారణ ను చేపట్టాలని శాంతి చర్చల కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వ్యక్తులు డిమాండ్ చేశారు. సోమవారం రోజు సుందరయ్య కలా నిలయంలో లో శాంతి చర్చల కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జస్టిస్ చంద్ర కుమార్, ప్రొఫెసర్ హరగోపాల్, సీనియర్ అడ్వకేట్ బేల బాటియా, చెరుకు సుధాకర్ లు హాజరై మాట్లాడారు. చత్తీస్ ఘడ్ మరణకాండ పై ఆదివాసీ, హక్కుల సంఘాలు, పౌర, ప్రజాస్వామిక సంఘాల రిపోర్టులు ఆధారంగా సుప్రీంకోర్టు చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. మధ్యభారతంలో జరుగుతున్న యుద్ధాన్ని వెంటనే ఆపాలని, చర్చల ద్వారా సమస్యకు పరిష్కారం దొరుకుతుందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. భారతదేశంలో రగులుతున్న హింసా కాండకు గల కారణాలను పరిశీలించేందుకు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ గవాయి నాయకత్వంలో మణిపూర్ కు వెళ్లారు కానీ, హింసతో రగులుతున్న దండ కారణ్యంలోని బస్తీర్ సందర్శించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో మానవ హక్కుల పరిరక్షకులు ప్రతికార చర్యకు భయపడకుండా అన్ని పరిమితుల నుండి విముక్తి లేకుండా వారి చట్టపరమైన మానవ హక్కుల కోసం కృషి చేయాలన్నారు. యువత గిరిజన మహిళాపై జరుగుతున్న అక్రమ దాడులను వ్యతిరేకించాలన్నారు. ఒకవేళ యుద్ధ వాతావరణంలో ఆపకుండా శాంతి చర్చలు జరుపుకుంటే అమాయక ఆదివాసులు బలవుతున్నారని, అదేవిధంగా కొనసాగితే ప్రజల నుండి తిరుగుబాటు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఈ సమావేశంలో సీనియర్ కమ్యూనిస్టు నాయకులు,కందిమల్ల ప్రతాపరెడ్డి, జర్నలిస్టు దుర్గాప్రసాద్, మాజీ మావోయిస్టు సీసీఎం జంపన్న, ఎం వి ఎస్ ఫౌండేషన్ ఆర్ వెంకట్ రెడ్డి, రచయిత అని శెట్టిసాయికుమార్, జి .రాములు పాల్గొన్నారు.

# ఎంప్లాయ్ ఆఫ్ ది మంత్ భద్రత అవార్డులను ఉద్యోగులకు అందజేత

### దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్..



(సికింద్రాబాద్): దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ సికింద్రాబాద్‌లోని రైలు నిలయంలో జరిగిన భద్రతా సమీక్ష సమావేశంలో ఫిబ్రవరి, 2025 నెలకు గాను 14 మంది ఉద్యోగులకు "ఎంప్లాయీ ఆఫ్ ది మంత్" భద్రతా అవార్డులను అందజేశారు. సిబ్బంది అసురక్షిత పరిస్థితులను నివారిస్తూ తమ విధి నిర్వహణలో అసాధారణ చురుకుదనం మరియు అంకితభావాన్ని ప్రదర్శించినందుకుగాను ఎంప్లాయీ ఆఫ్ ది మంత్ అవార్డులు ఇవ్వబడతాయి. ఈ సమీక్షా సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ శ్రీ నీరజ్ అగ్రవాల్ గారితోపాటు దక్షిణ మధ్య రైల్వేకు చెందిన వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులు మరియు ఆరు డివిజన్లు అనగా సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు మరియు నాందేడ్ కు చెందిన డివిజనల్ రైల్వే మేనేజర్‌లు (డీఆర్ఎంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. అరుణ్ కుమార్ జైన్ జోన్ పరిధిలోని వివిధ డివిజన్ లకు చెందిన 14 మంది ఉద్యోగులకు విధి నిర్వహణలో అప్రమత్తతను ప్రదర్శించినందుకు మరియు అసురక్షిత పరిస్థితులను నివారించి సకాలంలో చర్యలు చేపట్టినందుకు: సికింద్రాబాద్ డివిజన్ 03, హైదరాబాద్ డివిజన్-02 విజయవాడ డివిజన్-03 , గుంతకల్లు డివిజన్- 04 మరియు నాందేడ్ డివిజన్-02 "ఎంప్లాయ్ ఆఫ్ ద మంత్" భద్రతా అవార్డులను అందజేశారు. ఈ అవార్డు గ్రహీతలలో లోకో పైలట్లు, అసిస్టెంట్ లోకో పైలట్లు, స్టేషన్ మాస్టర్, స్టేషన్ సూపరింటెండెంట్, పాయింట్స్ మ్యాన్, ట్రాక్ మెయింటెయినర్లు, టెక్నీషియన్లు, మరియు గేట్ మ్యాన్ వంటి వివిధ వర్గాలకు చెందినవారు ఉన్నారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ అవార్డు గ్రహీతలను అభినందించారు మరియు వారి విధులను అత్యంత అంకితభావంతో నిర్వర్తించడంలో వారి నిబద్ధతను అభినందించారు.తరువాత, జనరల్ మేనేజర్ రైలు కార్యకలాపాల భద్రతపై వివరణాత్మక సమీక్ష నిర్వహించారు. సిగ్నల్ %ఃడ% టెలికమ్యూనికేషన్స్, ఇంజనీరింగ్, మెకానికల్ వంటి వివిధ విభాగాలకు సంబంధించి జోన్‌లో కొనసాగుతున్న వివిధ భద్రతా డ్రైవ్‌ల పురోగతిని ఆయన పరిశీలించారు. రైలు కార్యకలాపాలలో మెరుగైన భద్రత కోసం క్షేత్ర స్థాయి సిబ్బందికి కౌన్సెలింగ్ సెషన్‌లను కొనసాగించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఏం.ఏం.టి.ఎస్ మరియు సబ్-అర్బన్ రైళ్లలో ప్రయాణీకుల భద్రతపై జనరల్ మేనేజర్ వివరణాత్మక చర్చ నిర్వహించారు. మహిళా ప్రయాణీకులకు మెరుగైన భద్రత కల్పించడానికి ప్రభుత్వ రైల్వే పోలీసులతో సమన్వయం చేసుకోవాలని ఆయన ప్రిన్సిపల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్‌కు సూచించారు. రైలు పట్టాలపై పశువులు రాకుండా తీసుకోవాల్సిన చర్యల గురించి మాట్లాడారు. డివిజన్లు అమలు చేస్తున్న ముందు జాగ్రత్త చర్యలను ఆయన సమీక్షించారు మరియు పశువుల పెంపకందారుల కోసం మరిన్ని భద్రతా డ్రైవ్‌లు మరియు కౌన్సెలింగ్ సెషన్‌లను మరింత నిర్వహించాలని సూచించారు.

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించండి

### యూఎస్ - ఇండియానా" రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులను కోరిన మంత్రి శ్రీధర్ బాబు



తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకున్న అనుకూలతలను వివరించి... ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా యూఎస్ - ఇండియానాకు చెందిన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని ఆ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోరారు. సోమవారం అసెంబ్లీ కమిటీ హాల్లో "ఇండియానా సెక్రటరీ ఆఫ్ స్టేట్" డియెగో మోరాలెస్ నేతృత్వంలో ప్రతినిధుల బృందం మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు... తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం తరఫున తీసుకుంటున్న చర్యలు, పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు అందిస్తున్న ప్రోత్సాహకాలను వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు చేర్చేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తుందన్నారు. ఈ లక్ష్య సాధనలో పారిశ్రామిక రంగం కీలక పాత్ర పోషించేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. ఈ ఏడాది దావోస్ పర్యటనలో తెలంగాణలో రూ.1.78 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చిన పారిశ్రామికవేత్తలతో చేసుకున్న ఒప్పందాల గురించి తెలిపారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్ కు హబ్ గా మారుతున్న తెలంగాణ వైపు యావత్తు ప్రపంచం చూస్తుందన్నారు. కొత్త ఆలోచనలతో ముందుకొచ్చే సంస్థలు, వ్యక్తులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి అనేక ప్రపంచ ఐటీ దిగ్గజ సంస్థలు హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలను నిర్వర్తిస్తున్నాయన్నారు. పరిశ్రమలు, విద్యా సంస్థల మధ్య నెలకొన్న అంతరాన్ని తగ్గించి... నాణ్యమైన మానవ వనరులను అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీని ప్రారంభించామన్నారు. నిపుణులు, పరిశ్రమల భాగస్వామ్యంతో ప్రస్తుత మార్కెట్ అవసరాలకు కోర్సులను అందిస్తున్నామన్నారు. ఐటీ రంగంలోనే కాకుండా బయోటెక్, ఫార్మా తదితర రంగాల్లోనూ తెలంగాణ గ్లోబల్ మార్కెట్ లో అత్యుత్తమ స్థానం లో ఉందన్నారు. ఎలీ లిల్లీ హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ను ప్రారంభించిందన్నారు. మెడికల్ డివైజెస్, ఔషధ పరిశ్రమ, జీవ విజ్ఞానం, వ్యవసాయం, తయారీ తదితర రంగాల్లో ఇండియానా రాష్ట్రంతో కలిసి పని చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి తమ రాష్ట్రంలో పర్యటించాలని మంత్రి శ్రీధర్ బాబును డియెగో మోరాలెస్ ఆహ్వానించారు. కార్యక్రమంలో ఇండియానా సెక్రటరీ ఆఫ్ స్టేట్ డియెగో మోరాలెస్ సతీమణి సిడోనియా నికోల్, సోజోస్ క్యాపిటల్ సీఈఓ ఫాబియో పెరేజ్ పెరేర్రా, ఇండియానా- ఇండియా బిజినెస్ కౌన్సిల్ అధ్యక్షుడు రాజు చింతల, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, టీజీఐఐసీ సీఈఓ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



## వినతి పత్రం అందజేసిన కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు ఏనుగుల కనకయ్య

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మార్చి 24: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం. కురుమ కులస్తులు రాజన్న సిరిసిల్ల జిల్లాలో దాదాపుగా 55,000 జనాభా కురుమ కులస్తులు ఉన్నారని కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు ఏనుగుల కనకయ్య అన్నారు. కురుమ కుల సంఘ%శీ% భవనం మరియు హాస్టల్ భవనం కోసం జిల్లా కేంద్రంలో ఐదు ఎకరాల భూమి కేటాయించాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మరియు మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణలకు కురుమ సంఘం సభ్యులు సోమవారం రోజున వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినోద్ రెడ్డి,మండల కురుమ సంఘం నాయకులు సభ లక్ష్మి రాజం, ఏనుగుల ప్రశాంత్ మరియు మండల గ్రామాల కులస్తులు పాల్గొన్నారు.

## ప్రేమ పేరుతో యువతిని మోసం చేసిన వ్యక్తిని అరెస్టు చేయాలి



వరంగల్ ( వాయిస్ టుడే ) మార్చి 24: వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన ఒక ప్రముఖ ఛానల్‌లో రిపోర్టర్ గా పని చేస్తున్న ముత్తోజు కిరణ్ వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గడ్డం సుభద్ర డిమాండ్ చేశారు. సోమవారం నర్సంపేట పట్టణంలోని తన కార్యాలయంలో ఒక పత్రిక ప్రకటన ద్వారా ఆమె మాట్లాడుతూ నర్సంపేటకు చెందిన ఒక మహిళను గత 13 సంవత్సరాల నుండి ప్రేమ అనే పేరుతో నర్సంపేటకు చెందిన ఒక ఛానల్ రిపోర్టర్ ముసుగులో ఉంటు ప్రేమిస్తునని, పెళ్లి చేసుకుంటానని గత 13 సంవత్సరాల నుండి ఆమె తో సహజీవనం చేస్తూ నర్సంపేటకు చెందిన ఒక మహిళకు మాయమాటలు చెప్పి బ్లాక్ మెయిల్ చేస్తూ ఛానల్ రిపోర్టర్ ను అని బెదిరిస్తూ రిపోర్టర్ ముసుగులో మహిళ తో శరీరకంగా సంబంధం పెట్టుకోవడమే గాక ఆ మహిళ దగ్గర 10 లక్షల రూపాయలు తీసుకొని భూమి కొనిస్తానని తీసుకొని బ్లాక్ మెయిల్ చేస్తున్న ఛానల్ విలేకరి అయిన ముత్తోజు కిరణ్ పై 13 రోజులు క్రితం నర్సంపేట పోలీస్ స్టేషన్లో కేసు అయి ఎఫ్ఐఆర్ అయినా ఇంత వరకు అతన్ని అరెస్టు చేసి రిమాండ్ కు పంపించకుండా రాజకీయ పలుకుబడి తో చట్టాన్ని మోసం చేస్తున్న ముత్తోజు కిరణ్ ని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గడ్డం సుభద్ర డిమాండ్ చేశారు.

## దేవేందర్‌ను పరామర్శించిన సీఐటీయూ నాయకులు అశోక్



తొర్రూరు, మార్చి 24 వాయిస్ టుడే : తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు, తొర్రూర్ మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ కొమ్ము దేవేందర్ కు గత 10రోజుల క్రితం హార్ట్ స్ట్రోక్ రావడం వల్ల హన్మకొండ లోని మెడికవర్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు. అతనినీ పరామర్శించి, ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్న సిఐటియు మహబూబాబాద్ నాయకులు బొల్లం అశోక్.

## మిమిక్రీ శ్రావణ్ కుమార్‌కు ఉగాది పురస్కారం



తొర్రూరు, మార్చి 24 వాయిస్ టుడే : తెలుగు నూతన సంవత్సరం విశ్వావసు నామ సంవత్సరం ఉగాది నీ పురస్కరించుకొని జె.బి కల్చరల్ ఆర్ట్ సొసైటీ - వరంగల్ వారి ఆధ్వర్యంలో శ్రావణ్ కుమార్ కీ డా. నేరేళ్ళ వేణుమాధవ్ కళా ప్రాంగణం వేదికగా ఉగాది పురస్కారం ప్రదానం చేయడం జరిగింది.గత కొన్ని సంవత్సరాలు గా మిమిక్రీ కళాకారుడిగా సేవలు అందిస్తూ ఈవెంట్ ఆర్గనైజర్ గా వందలాది ఈవెంట్స్ చేసిన సందర్భంగా శ్రావణ్ కుమార్ కీ ఉగాది పురస్కారం అందచేయడం జరిగింది అని సంస్థ నిర్వాహకులు జడల శివ అన్నారు.గత 25 సంవత్సరాలు గా ఏంతో మంది ప్రముఖ కళాకారులను అవార్డ్స్ ఇచ్చి సత్కరిస్తున్న జె.బి కల్చరల్ ఆర్ట్ సొసైటీ వారు ఈ సంవత్సరం ఉగాది పురస్కారాలకు తన పేరును ఎంపిక చేసి తనకు పురస్కారం అందించినందుకు సంస్థ నిర్వాహకులకు శ్రావణ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో జే.బీ కల్చరల్ ఆర్ట్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు జడల శివ, ప్రధాన కార్యదర్శి హరిత, ప్రముఖ సంఘ సేవకురాలు సీత మహాలక్ష్మి, ప్రముఖ ఫిమేల్ కీబోర్డ్ ప్లేయర్ స్వప్న గాయకులు రాజు, రంగనాథ్, ఇమ్మానుయల్ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డిలో ఆశా కార్యకర్తల అరెస్ట్

కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 24: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆశా కార్యకర్తలు హైదరాబాద్ లోని అసెంబ్లీ ముట్టడికి బయలుదేరారు. దీంతో కామారెడ్డి పట్టణ పోలీసులు కొత్త బస్టాండ్ ఆవరణలో అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన ఆశా కార్యకర్తలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఆశా కార్యకర్తలు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలను పర్మినెంట్ చేయాలని, నెలకు రూ.18 వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కార్యకర్తలను ఆదుకుంటామని మాట ఇచ్చి ప్రస్తుతం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.





# క్రికెట్ పోటీలకు ముఖ్య అతిథిగా ఎంపీ వద్దిరాజు హాజరు

ఖమ్మం , మార్చ్ 24 ( వాయిస్ టుడే): విద్యార్థులు,యువత ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఎంచుకుని క్రమశిక్షణ, పట్టుదల,దీక్షాదక్షలతో ముందుకు సాగుతూ జీవితంలో ఉన్నతంగా ఎదగాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఉద్బోధించారు.ది తెలంగాణ డిస్ట్రిక్ట్స్ క్రికెట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ మాజీ ఛైర్మన్ అల్లిపురం వెంకటేశ్వర రెడ్డి ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను ఎంపీ రవిచంద్ర ప్రారంభించారు.తెలంగాణ జిల్లాలకు చెందిన గ్రామీణ-అమెరికన్ యూత్ క్రికెట్ అకాడమీ(ఏయూసీఏ)జట్లకు మధ్య జరిగే ఈ పోటీల ప్రారంభోత్సవానికి ఎంపీ వద్దిరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.శంషాబాద్ విమానాశ్రయానికి చేరువలో తొండుపల్లి వద్ద ఎంపీస్ క్రికెట్ మైదానంలో సోమవారం నుంచి ఈనెల 31వతేదీ వరకు జరిగే ఈ టోర్నమెంటులో అండర్ -17 జట్లు పాల్గొంటున్నాయి.ఎంపీ రవిచంద్ర టాస్ వేసి, బ్యాటింగ్ చేసి ఈ పోటీలను ప్రారంభించి క్రికెటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ,ఈ ఆటకు మన దేశంలో రోజురోజుకు మరింత ఆదరణ పెరుగుతున్నదన్నారు.ఇటీవల దుబాయ్ లో జరిగిన వరల్డ్ క్రికెట్ ఛాంపియన్షిప్ పోటీలను సుమారు 100 కోట్ల మందికిపైగా టీవీలకు అతుక్కుపోయి చూశారన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని,ఇందులో కూడా మంచి భవిష్యత్తు ఉందన్నారు.తాను చదువుకునే రోజుల్లో క్రికెట్, వాలీబాల్



ఆడేవాడినని,ఆటల వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం పొందవచ్చని, ఆరోగ్యవంతులుగా జీవించవచ్చని చెప్పారు.క్రికెట్ దిగ్గజాలైన కపిల్ దేవ్, సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీలను ఆదర్శంగా తీసుకుని అకుంఠిత దీక్షతో గొప్ప క్రీడాకారులుగా ఎదిగాల్సిందిగా ఎంపీ వద్దిరాజు క్రికెటర్లను ఆశీర్వదించారు.ఈ టోర్నమెంట్ నిర్వాహకులు, స్పోర్ట్స్ అథారిటీ మాజీ ఛైర్మన్ వెంకటేశ్వర రెడ్డి అభిమాని అని,గత కొన్నేళ్లుగా క్రీడాకారులను వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్నారని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీ రవిచంద్ర సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్, అమెరికా యూత్ క్రికెట్ అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ అరుణ్ కొలిపాక,మతీన్, రాఘవరెడ్డి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.పోటీలను ప్రారంభించేందుకు విచ్చేసిన ఎంపీ వద్దిరాజు, పోత సుధీర్ కుమార్ తదితరులకు ఒగ్గు డోలు కళాకారులు ఘన స్వాగతం పలికారు.టీటీడీసీఏ అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి ఎంపీ రవిచంద్ర, సుధీర్ కుమార్ తదితర ప్రముఖులకు పుష్పగుచ్ఛాలిచ్చి శాలువాలతో సత్కరించారు.ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవం సందర్భంగా అండర్ -17 క్రికెటర్లతో ఎంపీ రవిచంద్ర కరచాలనం చేస్తూ అభినందనలు తెలిపారు.

## నిరుద్యోగుల ఆర్థిక పరిస్థితినీ మెరుగుపరిచడానికి రాజీవ్ యువ వికాసం

### బిబిపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మలుగారి మహేష్



కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 24: తెలంగాణ కామారెడ్డి జిల్లా : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగ చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని, ఎస్ సి, ఎన్ టి, బిసి మైనార్టీ యువత కు.6000కోట్లతో 5లక్షల యువత కు స్వయం ఉపాధి కల్పించాలని ఉద్దేశ్యం తో ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగింది అని తెలిపారు. గత ప్రభుత్వం నిరుద్యోగ యువత ను పట్టించుకున్న దకలలు లేవు ఉద్యోగలు వేయలేదు. నిరుద్యోగ భృతి ఇస్తా అని మోసం చేసింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వచ్చిన ఒక సంవత్సరం లో 55వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనిది. అని గుర్తు చేసారు. ఇప్పుడు రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకువచ్చి నిరుద్యోగు ల ఆర్థిక పరిస్థితి నీ మెరుగుపరిచడానికి ఈ పథకాన్ని తీసుకురావడం జరిగింది. అందరు. సద్వినియోగం చేసుకోగలరు.రాజీవ్ యువ వికాసం పథకాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి బిబిపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మలుగారి మహేష్




## కాగజ్ నగర్‌లో విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు

ఆసిఫాబాద్ జిల్లా, కాగజ్ నగర్, వాయిస్ టుడే : కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు పర్యవేక్షణలో, కాగజ్ నగర్ అరుణాదయా స్కూల్ విద్యాలయంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించేందుకు షీ టీం ఆధ్వర్యంలో ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం ఇంచార్జ్ ఏఎస్ఐ సునీత మాట్లాడుతూ, మహిళలపై హింస, ఈవ్ టీజింగ్, సైబర్ క్రైమ్‌లకు గురైన వారు వెంటనే షీ టీంను సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా, సామాజిక మాధ్యమాలైన ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటివి జాగ్రత్తగా ఉపయోగించాలని, వ్యక్తిగత భద్రతకు సంబంధించి గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి అవగాహన కలిగి ఉండాలని వివరించారు.అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 సేవను వినియోగించుకోవచ్చని, అలాగే షీ టీం నెంబర్ 87126 70565, చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1098, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1930 ద్వారా సహాయాన్ని పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో అరుణాదయా స్కూల్ ప్రిన్సిపాల్ లలిత, సిబ్బంది, షీ టీం సభ్యులు బి. రమదేవి, సునీత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ చట్టరీత్యా నేరం

కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 24బీ ప్రస్తుతం ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లు నడుస్తున్నందున వీటిపై ఎవరు బెట్టింగ్స్ కాయరాదని, అలా కాస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చాలా మంది యువకులు మ్యాచ్ గెలుపు ఓటముల విషయములో పెద్దమొత్తములో బెట్టింగ్ చేసే అవకాశం ఉందన్నారు. ఇలా చేయడం వలన కోలుకోలేని విధంగా ఆర్థిక నష్టం జరిగి చివరికి ఆత్మహత్య లు చేసుకునే ప్రమాదం ఉందన్నారు. తల్లితండ్రులు పిల్లల ప్రవర్తనలో ఏదైనా మార్పులు ఉన్నాయేమో గమనించి వారితో తరచూ మాట్లాడాలని సూచించారు. లేదంటే డబ్బులు, ప్రాణాలు పోయే అవకాశం ఉందన్నారు.

మీ కష్టార్జితాన్ని, కన్న బిడ్డలను బెట్టింగ్ విషయంలో కోల్పోవద్దని సూచించారు. సులభ మార్గంలో అధిక డబ్బులు సంపాధించాలనే అత్యాశతో యువత ఆన్లైన్ బెట్టింగ్స్, ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ ..సైబర్ మోసగాళ్ళ చేతిలో చిక్కి డబ్బులు కోల్పోతూ అప్పులు చేసి, చేసిన అప్పులను తీర్చలేక తనువును చాలిస్తున్నారన్నారు. ప్రతీ ఒక్కరూ వీటి బారిన పడకుండా అప్రమత్తముగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్ చేయడం చట్టరీత్యా నేరం అని, ఎవరైనా ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ ల బెట్టింగ్ కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా క్రికెట్ మ్యాచ్ ల బెట్టింగ్ కు పాల్పడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, మీ వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

# బియ్యం పరిశ్రమను ప్రభుత్వం ఆదుకోవాలి

### తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు.. గంపా నాగేందర్

వరంగల్ ( వాయిస్ టుడే ) మార్చి 24 : తెలంగాణ రాష్ట్రంలో( రైస్ ఇండస్ట్రీ) బియ్యం పరిశ్రమ తీవ్ర సంక్షోభం ఉందని, ఈ పరిశ్రమ ను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వం పై ఉందని తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గంపా నాగేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డీ మోహన్ రెడ్డీ అన్నారు.

వరంగల్ జిల్లా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 2025-27 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం హంటర్ రోడ్ లోని శ్రీ కన్వెన్షన్ ( అన్నపూర్ణేశ్వరి గార్డెన్) లో సోమవారం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిధులుగా హాజరైన రాష్ట్ర కమిటీ నాయకులు మొదటగా నూతన కమిటీ చే ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు గంపా నాగేందర్ ప్రధాన కార్యదర్శి వి మోహన్ రెడ్డీమాట్లాడుతూ మిల్లర్స్ సమస్యలు అనేకం ఉన్నాయని, దీనికి తోడు పరిశ్రమలు ఆర్థిక నష్టాల్లో కూరుకుపోయాయని అన్నారు. గన్నీ సంచులు, ట్రాన్స్పోర్ట్ సమస్యల వల్ల కూడా తీవ్రంగా నష్టపోతున్నామని అన్నారు. రాష్ట్రం లో 3670 మిల్లులు ఉన్నాయని, ఇందులో సగం మిల్లులు ప్రస్తుతం నడవడం లేదని ఇందుకు ప్రభుత్వం అపరాధ రుసుమును రద్దు చేయాలని అన్నారు. 35 లక్షల



మెట్రిక్ టన్నుల ధాన్యం ప్రభుత్వం తీసుకుంటుందని, అట్టి దాన్యం తాము నెలకు 2 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా బియ్యం ప్రభుత్వానికి అందజేస్తున్నామని తెలిపారు.బియ్యం తరుగుదల తో కూడా తాము నష్టపోతున్నామని అన్నారు.ఈ ఉగాది నుండి ప్రభుత్వం పేద ప్రజల కోసం సన్న బియ్యం ఇచ్చేందుకు ప్రణాళిక రూపొందించిందని ఇందుకు తమ వంతుగా ప్రభుత్వానికి పూర్తిగా సహకరిస్తామన్నారు.జిల్లా అధ్యక్షులు గోనెల రవీందర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో రైస్ మిల్లర్స్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నుల కేపాసిటి గల గోదాములు ఉన్నాయని మరిన్ని గోదాములు నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. తాను మిల్లర్స్ అసోసియేషన్ లోగతంలో అనేకపదవులు నిర్వహించానని,రాబోయే రోజుల్లో మిల్లర్స్ సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తానని అన్నారు.తనను జిల్లా అధ్యక్షులు గా ఎన్నుకున్న ప్రతి ఒక సభ్యుడికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర కోశాధికారి టి చంద్రపాల్, ఉపాధ్యక్షులు తోట సంపత్ కుమార్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బి రవీందర్ రెడ్డీ,రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్ది వెంకట్ నారాయణ గౌడ్, దేవునూరి అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బూరెల సత్యనారాయణ, జిల్లా కోశాధికారి ఇరుకు కోటేశ్వర్ రావు, కమిటీ సభ్యులు,మిల్లర్స్,వివిధ వ్యాపారస్తులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
మంగళవారం, 25 మార్చి 2025



## ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం , మార్చి -24 ( వాయిస్ టుడే) : ప్రజా సమస్యలను అధికారులు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. ముదిగొండ మండలం సువర్ణపురం గ్రామానికి చెందిన వేల్పుల వెంకట రామారావు తాను ఓం శ్రీ సాయి బాలాజీ సెక్యూరిటీ సంస్థ నందు ఫీల్డ్ ఆఫీసర్ గా పని చేస్తున్నానని, డిసెంబర్, జనవరి సంబంధించిన జీతం రాలేదని, తన జీతం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ డీ విభాగానికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం నగరం టేకులపల్లి కేసిఆర్ టవర్స్ కు చెందిన కే. లక్ష్మణ్ తన బాబు సెంచరీస్కూల్ లో 4వ తరగతి చదువుతున్నారని, స్కూల్ యాజమాన్యం తన బాబుని చిన్నచూపు చూస్తుందని, ఫీజు కట్టలేదని వేధిస్తుందని, సెంచరీ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

నేలకొండపల్లి మండలానికి చెందిన రిపోర్టర్లు బైరం ప్రసాదరావు, హనుమంతరావు, శివ రాజు సతీష్ సింగారెడ్డి పాలెం రెవిన్యూ పరిధి సర్వే నెంబర్ 159 లో పది మంది విలేకరులకు ప్లాట్లు పంపిణీ చేశారని, జాతీయ రహదారిలో 7 ప్లాట్లు పోగా, 3 మిగిలాయని, వాటిలో తహసిల్దార్ ప్రభుత్వ భూమి అని బోర్డులు పెట్టారని, వీటిని పరిశీలించి భూమి తమకు తిరిగి కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ నేలకొండపల్లికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి జర్నలిస్టు కుటుంబం హెల్త్ కార్డులు పొందాలి

ఖమ్మం మార్చి24 ( వాయిస్ టుడే ): ప్రతి జర్నలిస్టు కుటుంబం తప్పకుండా హెల్త్ కార్డులు తీసుకోవాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి.జె.ఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి కోరారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మూడు రోజులపాటు కొనసాగనున్న జర్నలిస్టుల హెల్త్ కార్డు జారీ ప్రక్రియ క్యాంప్ కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ... కంటికి నిద్ర లేకుండా రాత్రింబవళ్లు విధి నిర్వహణలో ఉంటూ, ఊరుకు%ష%ల పరుకుల జీవితంలో ఉంటున్న జర్నలిస్టులు తప్పకుండా హెల్త్ కార్డు కలిగి ఉండాలని సూచించారు. ఎవరో వస్తారు.. మరెవరో ఆదుకుంటారో ఆదుకుంటారని వారికోసం ఎదురు చూస్తే ప్రయోజనం ఉండదని, మనకున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, ఐదు లక్షలు విలువైన వైద్యాన్ని ఉచితంగా ఈ కార్డు ద్వారా పొందవచ్చుని, జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు తప్పకుండా హెల్త్ కార్డులు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మూడు రోజులపాటు ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల కోసం హెల్త్ కార్డుల జారీ ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. సెంటర్ వద్ద ఆధార్ కార్డు నెంబర్, దానికి అనుసంధానం అయి ఉన్న ఫోన్ నెంబర్ ఓటిపి చెప్పి వెంటనే హెల్త్ కార్డులు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సంక్షేమం వారి శ్రేయసే ముఖ్యమని అటువంటి కార్యక్రమాలను తమ టీజెఎఫ్ యూనియన్ నిరంతరం ముందు ఉండి పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీజెఎఫ్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు టిఎస్ చక్రవర్తి, ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, యూనియన్ నాయకులు అంతోటి శ్రీనివాస్, కె. గోవింద్, ఉల్లోజి రమేష్, రోషి రెడ్డి, ఎస్ డి న్యూస్ యాదగిరి, పిసి డబ్ల్యు నరేష్, జీకే న్యూస్ నరేష్, కంప్యూటర్ టెక్నికల్ ఇంచార్జ్ వెంకట్, అశ్విని తదితరులు పాల్గొన్నారు.




## ఆర్థిక సహాయం

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మార్చి 24: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో ఇటీవల ట్రాక్టర్ ఢీకొని సురకాని మల్లేశం మృతి చెందగా శ్రీనగర్ కాలనీ, స్కూల్ అడ్డా మరియు బోయినిపల్లి గ్రామస్థుల తరుపున మృతుని బిడ్డ గీతిక పేరు మీద 50000/ యాభైవేల రూపాయలు ఫిక్సిడ్ డిపాసిట్ చేసినారు. ఆర్థిక సాయం అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరు కృతజ్ఞతలు తెలిపిన మృతిని కుటుంబ సభ్యులు. సహకారం అందించిన అనంతుల అంజయ్య, బొజ్జ ప్రభాకర్, పత్రి సంపత్, మెరుపుల గంగాధర్, మెరుపుల జలందర్, గుంటి జలందర్, మొగుళోజి శ్రీకాంత్, ఆనంతుల సాయికృష్ణ, నక్క ప్రశాంత్, ఆనంతుల పవన్ కళ్యాణ్, దుద్దెల నవీన్ తదితరులు ఉన్నారు.

# సీతారామ ప్రాజెక్టు పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**సీతారామ ప్రాజెక్టు కోసం బడ్జెట్ కేటాయింపులో వివక్ష చూపిన కాంగ్రెస్ సర్కార్..**

**సీతారామతో న్యాయం చేయకపోతే రేవంత్ సర్కార్ రైతు ఆగ్రహానికి గురి కాక తప్పదు.**

**మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాణోత్ చంద్రావతి డిమాండ్**



ఖమ్మం , మార్చి.24.( వాయిస్ టుడే): మా బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నూటికి నూరు శాతం వరకు పనులు పూర్తి అయినాయని, కాంగ్రెస్ గవర్ణమె%శీ%ట్లో ప్రాజెక్టు పనులు 10 శాతం కూడా పూర్తి కాలేదని, నిధుల కేటాయింపులో జాప్యంతో గుత్తేదారులు కూడా ముందుకు రావడం లేదని వైరా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాణోత్ చంద్రావతి విమర్శించారు..సోమవారం వైరా నియోజకవర్గ పరిధిలో వినోబా నగర్ సీతారామ ప్రాజెక్టు లింక్ కెనాల్ పెండింగ్ పనులు పరిస్థితిని ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు.. అక్కడ ఉన్న స్థానిక రైతులతో చర్చించి రైతులకు జరుగుతున్న నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ఆనాడు తమ సీఎం కేసీఆర్ ఇక్కడకు వచ్చి సీతారామ ప్రాజెక్టు పనులను శంకుస్థాపన చేస్తే.. రైతులకు నష్టం కలిగేలా వ్యవహరిస్తూ.. రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తుందని అమే ఆరోపించారు.. సంబంధితశాఖ మంత్రి వచ్చే సీజన్ కి నీళ్ళు అందిస్తామని చెప్పి కల్లబొల్లి కబుర్లతో హామీలు ఇచ్చి నిర్మాణాత్మక చర్యలకు పూనుకోలేదని విమర్శించారు..

గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వేసవి కాలంలో కూడా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ఎస్సారెస్పీ ద్వారా పాలేరు జలాశయాన్ని ఎస్ ఆర్ ఎస్ పి నీటితో నింపి తాగు, సాగునీరు పుష్కలంగా అందించిన ఘనత మా బి.ఆర్.ఎస్. దేనని అమే ఉద్ఘాటించారు. మండుటెండలో కూడా పొలాలన్నీ.. పచ్చగా కళకళలాడాయని, చెరువులు కుంటలు కూడా నిండు కుండల్ని తలపించాయనీ అమే గుర్తుచేశారు.. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో చూస్తే ఎండిపోయిన పొలాలు, అడుగంటిన కుంటలు, చెరువులు, కాలువలు దర్శనమిస్తున్నాయని ఎద్దేవా చేశారు.. రైతుల సంక్షేమం పట్టని కాంగ్రెస్ ప్రభుత్వ%శీ% పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు..

సీతారామ ప్రాజెక్ట్ ద్వారా ఏదైతే ప్రతిపాదించిన ప్రకారం ఖమ్మం జిల్లాకు సంబంధించి ఆరున్నర లక్షల ఎకరాల సాగు విస్తీర్ణం కావాల్సి ఉండగా.. ఈప్రాజెక్టుపని సకాలంలో పూర్తి చేయక పోవడం వలన రైతులకు చాలా నష్టం కలుగుతుందని, ప్రతిసారి మార్చినెల, అదేవిధంగా సెప్టెంబర్ నెలల్లో రైతులు ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొంటున్నారని అమె ఆవేదన వ్యక్తం చేశారు. రైతాంగం పట్లదృష్టి పెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని, రైతులకు హక్కుగా రావాల్సిన నీటి వాటాను ఇవ్వాల్సిందేనని అమే ధ్వజమెత్తారు. జిల్లా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో రైతులకు మేలు చేయడంలో వైఫల్యం చెందుతున్నారని ఆమె ఆరోపించారు.. సాగు నీరు అందక పోవడంతో పేద గిరిజన రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నారని అన్నారు.. తన కేసీఆర్ హయాంలో దాదాపుగా 110 కిలోమీటర్ల కెనాల్ వర్క్ ని కంప్లీట్ చేయడం జరిగిందని, కానీ దానిని ఉపయోగించు కోవడంలో కూడా అలసత్వం చూపిస్తున్న అధికారులు ఒకసారి ఈరోజు రైతు సంక్షేమం కోసం ఆలోచన చేసి తాత్కాలికంగా ఆ కాలువ ద్వారా నీళ్లు నింపి రైతాంగాన్ని ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాణోత్ చంద్రావతి డిమండ్ చేశారు.. అదేవిధంగా ములకలపల్లికి సంబంధించి రెండు మోటర్లు ట్రైల్ చేస్తామని చెప్పి స్వయంగా ఆ శాఖ మంత్రి చెప్పారని, నేటి వరకు పనులు చేయనేలేదని ప్రశ్నించారు.. అసమర్థ కాంగ్రెస్ పాలన తీరు వల్ల

భూగర్భ జలాలు కూడా అడుగంటి పోతున్నాయని, తాగునీటికి ఇబ్బందులు తలెత్తే ప్రమాదం వుందని సూచించారు. పాలేరు రిజర్వాయర్ ద్వారా మిషన్ భగీరథలో దాదాపుగా 24/7 365 రోజులు దాదాపు రోజుకి 275 క్యూసెక్కుల నీటి సరఫరా చేయవలసిన అవసరం ఉందని, సూర్యాపేట, ఖమ్మం, మహబూబాబాద్, ములుగు, వరంగల్ జిల్లాల్లో మంచినీటి కోసం ఈ నీటిని ఉపయోగిస్తున్నామని, కానీ ఇప్పుడు నీటి లభ్యత కనిష్ఠ స్థాయిలో వుండటం వలన ఖమ్మం జిల్లాకే త్రాగు నీరు క్షేత్రస్థాయిలో లేకపోవడం అందరికీ తెలిసిందేనన్నారు. పనులు చేయడంలో నిద్రావస్త, టెండర్లు కమిషన్లలో ఉత్సుకత కనబరుస్తున్న ప్రభుత్వం, అధికార యంత్రాంగం పట్ల రైతాంగం కన్నెర్ర చేస్తుందని హెచ్చరించారు. స్థిరంగా ఉన్నటువంటి ఆయకట్టుకు కూడా నీరు అందించే అవకాశం లేకుండా పోతుందని, ఉమ్మడి రాష్ట్రంలో రైతాంగానికి నీటి వాటాలో జరిగిన ఇబ్బందులు మనందరికీ తెలుసునని, అన్నారు. త్రాగు సాగునీటి కొరతా లేకుండా ఉండేందుకు ముందు చూపుతోనే మా నేత ఆనాటి సీఎం కేసీఆర్ అటు కాళేశ్వరానికి ఎంత ప్రాధాన్యత ఇచ్చారో.. ఇటు సీతారామ ప్రాజెక్టు కూడా అంతే ప్రాధాన్యత ఇచ్చుకుంటూ.. ఖమ్మం రైతాంగం సంతోషంగా ఉండాలని ఆలోచనతో ఆయన మానస పుత్రిక ఐన సీతారామ ప్రాజెక్ట్ ను ఆయన చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగిందని గుర్తు చేశారు.. ఈ ప్రాజెక్టు పూర్తయితే కేసీఆర్ కి మంచి పేరు వస్తుందనో, బీఆర్ఎస్ పార్టీకి క్రెడిట్ దక్కుతుందనో కుట్ర బుద్ధిని ప్రదర్శిస్తున్న రేవంత్ సర్కార్ ప్రాజెక్టు లింక్ కెనాల్ పనులను పూర్తి చేయకుండా వ్యవహరిస్తున్న తీరు పలు అనుమానాలు తాగిస్తుందని ఆరోపించారు..

అదేవిధంగా అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల ఇక్కడ నీరు అందక పోగా ఆంధ్ర ప్రాంతానికి 35 వేల ఎకరాలకు మన నీరు అటు వృధాగా పోతుందనే సమాచారం వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు..దీనిపైన కూడా అధికారులు సమాధానం చెప్పవలసిన అవసరం ఉందని డిమాండ్ చేశారు.. ఏ ప్రాంత రైతులైన మా సోదర సమణులేనని, మా పట్ల వివక్షత లేదని అన్నారు. కానీ ప్రభుత్వమే నీటి కేటాయింపు పట్ల సవతి తల్లి ప్రేమను చూపుతూ వివక్షకు గురిచేస్తూ రైతుల పట్ల విద్వేషాలను రెచ్చగొడుతుందని ఆమె విమర్శించారువైరా ప్రాంతానికి కానీ వైరా కింద ఉన్నటువంటి పంట భూములకు న్యాయం చేయని విధంగా ఈ డిజైన్ ఉంద%అఱ%, మరిముఖ్యంగా రైతాంగం తరుపున మేము డిమాండ్ చేసేది రివైజ్డ్ బడ్జెట్ లో తమరు బడ్జెట్ ని పెంచి రాబోయే రెండు సంవత్సరాల కాలంలో ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని డిమండ్ చేశారు.. వైరా లింక్ కెనాల్ కి సంబంధించి 18 కిలోమీటర్లు మేరా వెనక్కి మళ్లింపు అసాధ్యం అని అన్నారు.

సీతారామ ప్రాజెక్టు కెనాల్ నుంచి తిమ్మరావు పేట సమీపంలో హెడ్ రెగ్యులేటర్ వద్ద అనుసంధానం చేస్తే రైతులకు వియోగ కరంగా వుంటుందన్నారు. ఈ నిర్మాణాన్ని పున పరిశీలించి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఐదుదారు కిలోమీటర్ల వ్యత్యాసంతో సాగు నీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని అమే డిమాండ్ చేశారు.. తద్వారా ప్రజాధనాన్ని కూడా ఆదా చేసినట్లు అవుతుంది అమే వ్యాఖ్యానించారు.. అనుభవం లేని వారే డిజైన్ చేస్తారని, వారే ప్రతిపాదిస్తారని ఆరోపించారు. అనుభవంలేని వారి చర్యల వల్ల అదనంగా ఎన్ని ఎకరాలకు సాగు నీరు లభిస్తుందనే ప్రశ్న తలెత్తుతుందని అనే ఆందోళన వ్యక్తం చేశారు. రివైజ్ చేసిన బడ్జెట్ ప్రకారం బడ్జెట్ కేటాయింపుల్లో జరుగుతున్న కేటాయింపుల ప్రకారం ఈ ప్రాజెక్టు ఇప్పట్లో పూర్తయ్యే అవకాశం లేదని, ఈడిజైన్ మార్పు వల్ల ఏదైతే ముందుగా చెప్పినటువంటి వైరా నియోజకవర్గానికి కానీ అటు మొదలు నియోజక వర్గానికి కానీ కొంతమేరకు చుట్టుపక్కల ప్రాంతాలకు సంబంధించి గాని ఎక్కడా కూడా నీరు అందడం అనేది అసాధ్యం అన్నారు. ప్రజాదనాన్ని దుర్వినియోగం చేసర్ విధంగా ఒక ప్రాంతానికే ప్రాధాన్యతను ఇచ్చుకుంటూ సవతి తల్లి ప్రేమను వ్యక్త పరచడం వల్ల రైతులకు తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా రైతాంగమ%శీ%దరికి సమానంగా సాగు నీరు అందేవిధంగా చేసి అభివృద్ధి ఫలాల్ని సమానంగా అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై, అధికారులపై బాధ్యత ఉందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాటం చేసేందుకే పెండింగ్ పముల లింక్ కెనాల్ ప్రాంతాన్ని సందర్శించడం జరిగిందని అన్నారు. ప్రత్యామ్నాయ%శీ%తొ పాలేరు జలాశయాన్ని నింపి తాగునీరు సాగునీరుకి ఇబ్బంది లేకుండా చూడాలి అని, 110 కిలోమీటర్ల కెనాల్ తవ్వి ఉంచారో అందుకు సంబంధించి తాత్కాలికంగా అయిన వాటర్ నింపి జూలూరుపాడు ఏన్కూరు, వైరా వరకు గల గిరిజన ప్రాంత పేద రైతులకు చెందిన పంట పొలాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు..



## అత్యుత్తమ సేవలు అందించిన నాగుల్ మీరా

ఖమ్మం, మార్చ్ 24 ( వాయిస్ టుడే ): డేటా ఎంట్రీ ఆపరేటర్ వరుసగా 3వ సారి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి కళావతి బాయ్ మరియు జిల్లా క్షయ అధికారి డాక్టర్ వి సుబ్బారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రధాన ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ ఎల్ కిరణ్ కుమార్ చేతుల మీదుగా అవార్డు తీసుకున్నారు.గతంలో రాష్ట్ర స్థాయిలో 2 సార్లు అవార్డు అందుకోవడం జరిగినది. క్షయ నివారణ విభాగంలో ఆన్లైన్ ద్వారా ఎప్పటికప్పుడు జిల్లా మరియు రాష్ట్రస్థాయిలో తమ సేవలు అందించడం ఆనందదా%ష%యకం ఈ కార్యక్రమంలో ప్రధాన ఆసుపత్రి వైద్య కళాశాల ప్రిన్సిపల్ రాజేశ్వరరావు డాక్టర్ కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక దేశం - ఒక ఎన్నిక రాజకీయ స్థిరత్వానికి బీజం

### నెల్లూరి కోటేశ్వరరావు.

ఖమ్మం ., మార్చ్ 23 ( వాయిస్ టుడే): భారతదేశ రాజకీయ వ్యవస్థలో విప్లవాత్మక మార్పు తెస్తుందని భావిస్తున్న 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' ప్రతిపాదనపై చర్చ జోరుగా సాగుతోంది. ఈ సందర్భంలో, ఖమ్మం బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు ఈ సంస్కరణను గురించి, దీనివల్ల దేశానికి కలిగే ప్రయోజనాలను వివరించారు. 'ఒక దేశం - ఒక ఎన్నిక' విధానం ద్వారా రాజకీయ స్థిరత్వం పెరుగుతుందని, అభివృద్ధికి అంతరాయాలు తగ్గుతాయని ఆయన పేర్కొన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ గురుంచి రెండోవ టౌన్ ముఖ్య నాయకులు, కార్యకర్తల కు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం భారతదేశంలో ప్రతి ఏడాది ఎక్కడో ఒక చోట ఎన్నికలు జరుగుతూనే ఉంటాయి. దీనివల్ల ప్రభుత్వాలు పాలన కంటే ఎన్నికల రాజకీయాలపై ఎక్కువ శ్రద్ధ చూపే పరిస్థితి ఏర్పడుతోందని కోటేశ్వరరావు అన్నారు. ప్రతి ఎన్నికలో ప్రభుత్వ నిధులు భారీగా ఖర్చవుతుండటం, ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం ఎన్నికల నిర్వహణలో నిమగ్నమై ఉండటాన్ని ఆయన విశ్లేషించారు.

'ఎన్నికల కారణంగా పాలకులు తమ దృష్టిని అభివృద్ధి కార్యక్రమాలపై పూర్తిగా కేంద్రీకరించలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో, ఒకేసారి లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తే, పాలనలో సమర్థత పెరిగి, అభివృద్ధి వేగంగా ముందుకు సాగుతుంది' అని ఆయన అన్నారు.



**- భారీ వ్యయాన్ని తగ్గించే పరిష్కారం.**

ఎన్నికల నిర్వహణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారీగా ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఎన్నికల ప్రచారం, భద్రత, ఓటింగ్ ప్రక్రియ నిర్వహణ ఇలా అన్ని దశలకూ ఖజానా నుంచి వేల కోట్ల రూపాయలు ఖర్చవుతున్నాయి. 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' విధానం ద్వారా ఈ వ్యయాన్ని గణనీయంగా తగ్గించవచ్చుని కోటేశ్వరరావు పేర్కొన్నారు.

'ఈ విధానం అమలైతే, నిధులను అభివృద్ధి పనులకు మళ్లించేందుకు వీలు పడుతుంది. ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందించేందుకు అవకాశం లభిస్తుంది' అని ఆయన అన్నారు.

**ప్రజాస్వామ్య బలోపేతానికి సుస్థిర మార్గం**

దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు జరిగితే, ప్రజల అభిప్రాయాలు సమష్టిగా ప్రతిఫలిస్తాయని, విభజిత ఎన్నికల కారణంగా వచ్చే రాజకీయం తగ్గుతుందని కోటేశ్వరరావు అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలంటే, పాలకులకు నిరంతర ఎన్నికల ఒత్తిడి లేకుండా, పాలనా లక్ష్యాలను దీర్ఘకాలికంగా రూపకల్పన చేసే వెసులుబాటు ఉండాలని ఆయన వివరించారు. ఈ కార్యక్రమం లో పార్టీ పెద్దలు గెంట్యాల విద్యాసాగర్ , దుద్దుకురి వెంకటేశ్వరావు, మందడపు సుబ్బారావు, కనమర్లపుడి ఉపేందర్, వక్కలంక సుబ్రహ్మణ్యం తదితరులను నెల్లూరి సన్మానించారు.ఈ కార్యక్రమంలో శీలం పాపారావు, మంద సరస్వతి, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, నల్లగట్టు ఉపేందర్, ధనియాకుల వెంకటనారాయణ మిత్రాజీ,రవీంద్ర, రుద్రగాని మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# అనాధ అక్కాచెల్లెళ్లకు కొత్త గృహం అందజేసిన జిల్లా పోలీసులు

## యువత కోసం వాలీబాల్ టోర్నమెంట్

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, కౌటాల, వాయిస్ టుడే : జిల్లాలో మానవీయ కోణంతో పోలీసులు మరో మంచి పని చేశారు. కౌటాల మండలం బోధంపల్లి గ్రామానికి చెందిన అనాధ అక్కాచెల్లెళ్లకు కొత్త గృహాన్ని నిర్మించి అందజేశారు. అలాగే, యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు.....





**అనాధలైన అక్కాచెల్లెళ్లకు సాయంగా పోలీసులు.......**

బోధంపల్లి గ్రామానికి చెందిన రామిల్ల లక్ష్మి, రామిల్ల శ్యామల అనాధలుగా మిగిలి ఎన్నో కష్టాలు అనుభవిస్తున్నారు. 14 ఏళ్ల క్రితం తల్లిదండ్రులను కోల్పోయిన వీరిలో శ్యామల పక్షవాతం రావడంతో శారీరకంగా, మానసికంగా క్షీణించిపోయింది. నివాసానికి సురక్షిత స్థలం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వీరి పరిస్థితి తెలుసుకున్న %వా=వా% యూత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు గుర్లె శ్రీనివాస్, దాతల సహకారం కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ అంశంపై కౌటాల ఎస్ఐ మధుకర్ స్పందించగా, "పోలీసులు మీకోసం" కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ముందుకు వచ్చింది. పోలీసుల సహకారంతో రూ. 1,64,000 వ్యయంతో నిర్మించిన గృహాన్ని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ, కాగజ్‌నగర్ డీఎస్పీ, పోలీస్ అధికారులందరూ పాల్గొన్నారు.

**"పోలీసులు మీకోసం" కింద యువతకు వాలీబాల్ టోర్నమెంట్.......**

జిల్లా యువత మాదకద్రవ్యాలు, బెట్టింగ్, నిషేధిత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, క్రీడలను ప్రోత్సహించేందుకు కౌటాల పోలీస్ స్టేషన్ వేదికగా మూడు రోజుల పాటు వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఈ టోర్నమెంట్‌ను జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు ప్రారంభిస్తూ, ఆటలు శారీరక, మానసిక ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలకు ప్రోత్సాహం అందించేందుకే ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నాం అన్నారు. జిల్లా వ్యాప్తంగా 64 టీమ్స్ పాల్గొంటున్న ఈ పోటీ ఫైనల్ గెలిచిన ముగ్గురు జట్లకు నగదు బహుమతులు, ప్రశంస పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, బెట్టింగ్ యాప్స్, లోన్ యాప్స్ మాయాజాలంలో పడొద్దని హెచ్చరించారు. ఈ



కార్యక్రమంలో ఆసిఫాబాద్ సబ్ డివిజన్ ఏఎస్పీ చిత్తరంజన్, కాగజ్‌నగర్ డీఎస్పీ రామానుజం, కౌటాల సీఐ ముత్యం రాజు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. సామాజిక బాధ్యతను చాటుకుంటూ, క్రీడలకు ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగుతున్న జిల్లా పోలీస్ శాఖపై ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.



## ప్రజా విశ్వాసంను కోల్పోయిన కాంగ్రెస్ ప్రభుత్వం

### బిఆర్ఎస్ నేత రావులపల్లి రాంప్రసాద్

భద్రాచలం, మార్చి 24 (వాయిస్ టు డే ). కాంగ్రెస్ ప్రభుత్వం కొద్ది కాలం లోనే పూర్తిగా ప్రజల విశ్వాసం ను కోల్పోయిందని బిఆర్ఎస్ నేత రావులపల్లి రాంప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం ఆయన పాత్రికేయుల సమావేశం లో మాట్లాడారు. భద్రాచలం లో గత ప్రభుత్వంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు మూడు రంగుల జండా కలర్లు వేసి మా ప్రభుత్వంలో ఇచ్చాము మేము కట్టాం అని గొప్పలు చెప్పడం చాలా హాస్యాస్పదంగా ఉందని అన్నారు. గత ప్రభుత్వంలో భద్రాచలం పట్టణ ప్రజలకు డంపింగ్ యార్డ్ నిర్మాణం కొరకు నిధులు కేటాయించి నిర్మించింది కేసీఆర్ ప్రభుత్వం అని దాన్ని కూడా ప్రారంభించి మేమే చేశామని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని 15 నెలల కాలంలో కాంగ్రెస్ భద్రాచలం పట్టణాభివృద్ధికి శాశ్వత పరిష్కారం ఏమి చూపిందని రావులపల్లి రాంప్రసాద్ విమర్శించారు..

నియోజవర్గ ప్రధాన రహదారులు అధ్వానంగా తయారయ్యాయని దుమ్ముగూడెం మండలం తూరుబాక గ్రామంలో వంతెన కూలిపోయి ఇప్పటికి ఏడుగురు మరణించారని వెంకటాపురం మండలంలో ఇసుక లారీల లోడు తట్టుకోలేక మరో వంతెన కూలిపోయిందని కనీసం నూతనంగా వంతెనలు నిర్మాణానికి అధికార ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకోవడం లేదని డైవర్షన్ రోడ్లు వేసి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. కెసిఆర్ ప్రభుత్వంలో 38 కోట్ల రూపాయలతో కరకట్ట నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తే పనులు మధ్యలోనే ఆగిపోయాయని కనీసం ఒక రూపాయి కూడా అదనంగా కాంగ్రెస్ ప్రభుత్వం కరకట్ట మీద ఖర్చు చేయలేదని అన్నారు. కేవలం గత ప్రభుత్వం నిర్మించిన భవనాలు గత ప్రభుత్వం వేసిన రోడ్లు తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని ఏద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల సమస్యలు పరిష్కారం చేయాలని. అంతేగాని ఈ ప్రచార ఆర్భాటాలు తగ్గించి ప్రజలపై దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ కుమార్, దుమ్ముగూడెం మండల నాయకులు బొల్లి వెంకటరావు, కాలువ పూర్ణయ్య, కొత్త మల్లేష్, భక్తుల నరసింహులు, అంబటి కర్ర కృష్ణ, ఇమంది నాగేశ్వరరావు, మొరాల డానియల్ ప్రదీప్, ఖాదర్, కొలిపాక శివ, మోహన్ రావు ఉన్నారు.

## ఆదివాసీల అస్తిత్వం కోసం ఐక్యంగా ఉద్యమిస్తాం

### ఆదివాసి సంఘాల ఐక్యవేదిక



భద్రాచలం, మార్చి 24 ( వాయిస్ టు డే ): ఆదివాసీల అస్తిత్వాన్ని నీరుగార్చేలా కొన్ని శక్తులు కుట్రలు పన్నుతున్నారని ఆదివాసి సంఘాల ఐక్యవేదిక నాయకులు పేర్కొ నారు. వారి కుట్రలను భగ్నం చేసేలా ఆదివాసీల సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుతూ, అస్తిత్వాన్ని కాపాడడం కోసం అందరూ ఐక్యంగా ముందుకు సాగుతామని ఆదివాసి సంఘాల ఐక్యవేదిక (JAC) నాయకులు స్పష్టం చేసారు. భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలో ఆదివాసి జె ఎ సి నాయకులు, న్యాయవాది పాయం రవివర్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఆదివాసి సంఘం సీనియర్ నాయకులు పూనెం వీరభద్రం మాట్లాడుతూ అర్హతలేని కొన్ని కులాలు షెడ్యూల్ ట్రైబ్స్ గా చలామణి అవుతూ మేమే అసలైన షెడ్యూల్ ట్రైబ్స్ అనే విధంగా వ్యవహరిస్తూ, అసలైన ఆదివాసీ తెగలు కోయ, కొండ రెడ్డి, నాయకపోడు తెగలను విస్మరిస్తూ ముందుకు వెళ్లే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. అదే విధంగా ఆదివాసి నాయకులు ముర్ల రమేష్ దొర మాట్లాడుతూ అసలైన ఆదివాసి తెగల దేవతలను, సంస్కృతి సాంప్రదాయాలను ముందు తరాలకు తెలిసే విధంగా కృషి చేస్తున్న ఐటిడిఏ అధికారులకు కృషి అభినందనలు తెలుపుతూ, ఈ విధంగా కృషి చేస్తున్న అధికారులకు సంఘాల ఐక్యవేదిక ఎప్పటికీ పూర్తి సహకారాలు అందిస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పూనెం కృష్ణ దొర, పూనేం నాగేశ్వరరావు, వీసాల కృష్ణయ్య, కల్లూరి జయబాబు, కొండ్రు సుధారాణి, కుంజా రమాదేవి, జగ్గ పుల్లయ్య, చిచ్చడి సత్యనారాయణమూర్తి, కోర్స చిన్నబాబు దొర, ఉమ్మల దుర్గారెడ్డి, సో%శీ%ది రవికుమార్, వాసం వీరభద్రం పాల్గొన్నారు.

# అకాల వర్షంతో రైతులకు భారీ నష్టం

# ప్రతి ఎకరానికి 50,000 నష్టపరిహారం చెల్లించాలి

## - బీఆర్ఎస్ నేత RSP



ఆసిఫాబాద్ జిల్లా, కాగజ్ నగర్, వాయిస్ టుడే : ఇటీవల కురిసిన అకాల వర్షం, గాలితుఫాన్ కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా వేల ఎకరాల పంట నష్టం సంభవించిందని, దాంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా. ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ అన్నారు. పంట కోల్పోయిన రైతులకు ఎకరానికి ?50,000 చొప్పున నష్టపరిహారం ప్రకటించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈస్గాం ప్రాంతంలోని క్యాంప్ 7, 8 ప్రాంతాలను సందర్శించిన ప్రవీణ్‌కుమార్, తుఫాన్ ధాటికి ధ్వంసమైన పంట పొలాలను, శిథిలమైన ఇళ్లను పరిశీలించి బాధిత రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటివరకు ఏ విధమైన ప్రకటన చేయకపోవడం వారి నిర్లక్ష్యాన్ని స్పష్టంగా వెల్లడిస్తోందని విమర్శించారు. రైతుల సంక్షేమం గురించి రేవంత్ సర్కార్‌కి ఆసక్తి లేదని ఆరోపించారు.

**బీజేపీ ఎమ్మెల్యే ప్రధానితో మాట్లాడాలి......**

స్థానిక బీజేపీ ఎమ్మెల్యే తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను సందర్శించి కేవలం ఫోటోలు దిగి వెళ్లారని ఎద్దేవా చేసిన ప్రవీణ్‌కుమార్, నిజంగా రైతులపై ప్రేమ ఉంటే ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన కింద అన్నదాతలకు తక్షణ సాయం అందించేలా చూడాలని సూచించారు. అవసరమైతే ప్రధాని మోదీని కలిసి రాష్ట్ర రైతుల సమస్యలపై చర్చించాలని బీజేపీ ఎమ్మెల్యేకు సవాలు విసిరారు.

**విద్యుత్ పునరుద్ధరణలో జాప్యం.....**

తుఫాన్ దాటిపోవడంతో నాలుగు రోజులు గడుస్తున్నా, ఇంకా పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరించలేదని ప్రవీణ్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. సరిపడా సిబ్బంది లేకపోవడం వల్లే ఈ జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. విద్యుత్ ఇంజనీర్‌తో మాట్లాడి మరింత మంది సిబ్బందిని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

తుఫాన్ కారణంగా ఇళ్లను కోల్పోయిన బాధితులకు తక్షణ సాయం అందించాల్సిన అవసరం ఉందని ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. పునరావాస కార్యక్రమాలను వేగవంతం చేయాలని, ఇందిరమ్మ ఇళ్ల పథకంలో బాధితులను చేర్చాలని డిమాండ్ చేశారు.

**ప్రభుత్వం స్పందించాలి........**

పంట నష్టాన్ని గమనించి దీనిని అధికారికంగా విపత్తుగా ప్రకటించాలని, ప్రత్యేక నిధుల కేటాయింపు ద్వారా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని బీఆర్ఎస్ నేత డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లెండుగురె శ్యాంరావు, రాజ్‌కుమార్ యాదవ్, కాశపాక రాజు, అనూప్, నిత్యానంద్, గోకుల్, బీనా, రింకు తదితరులు పాల్గొన్నారు.



## బుగ్గబావిగూడెం గ్రామంలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

### సిపిఎం మండల కార్యదర్శి పాదూరు శశిధర్ రెడ్డి

వేములపల్లి మార్చి 24 (వాయిస్ టుడే): వేములపల్లి మండలంలోని బుగ్గబాయిగూడెం గ్రామంలో డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి పాదూరు శశిధర్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం నాడు సిపిఎం ప్రజా పోరుబాట కార్యక్రమంలో భాగంగా వేములపల్లి మండలం బుగ్గబావిగూడెం గ్రామంలో సమస్యల అధ్యయనం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుగ్గబావిగూడెం గ్రామంలో ప్రధాన వీధులలో డ్రైనేజీ సమస్య సరిగా లేకపోవడం వలన డ్రైనేజీ నీరు రోడ్డుపై పారుతూ ప్రజలకు తీవ్ర ఇబ్బందికరంగా మారిందన్నారు. ప్రభుత్వ అధికారులు వచ్చి చూసి ఫోటోలు తీసుకోవడం వరకే పరిమితం అవుతున్నారు తప్ప సమస్య పరిష్కారం దిశగా అడుగులు వేయడం లేదన్నారు. దీనివలన డ్రైనేజీ సరిగ్గా లేకపోవడం తోటి మురుగునీరు రోడ్డుపై పారడంతో ఇళ్ళ ముందుకు వచ్చి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీటివలన విషజ్వరాలు ప్రబలి ప్రజల ఆరోగ్యాలు దెబ్బతినే పరిస్థితి ఉందన్నారు. డెంగ్యూ, మలేరియా వంటి రోగాల బారిన పడి ప్రజలు ఆసుపత్రుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు వస్తున్నారు, పోతున్నారు తప్ప మమ్మల్ని ఎవరూ పట్టించుకోవడం లేరు మా సమస్య ఎవరు పరిష్కరించడం లేదు చాలా రోజుల నుంచి ఇబ్బందులు పడుతున్న కూడా ఎవరు పరిష్కరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మా సమస్యను పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా గ్రామంలో అనేక మందికి పెన్షన్లు, రేషన్ కార్డులు లేవన్నారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న రైతు రుణమాఫీ వెంటనే పూర్తి చేయాలన్నారు. గ్రామంలో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజా పోరుబాట కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి రాంరెడ్డి, వడ్డగాని సైదులు, రెమడాల భిక్షం, శీలం పద్మ, అనిరెడ్డి మాధవి, పెంటమళ్ళ సుకన్య తదితరులు పాల్గొన్నారు.



## 9 కోట్ల రూ. వ్యయంతో రోడ్లు మంజూరు

### హర్షం వ్యక్తం చేసిన చేగొమ్మ గ్రామస్థులు

పాలేరు, మార్చి 23. (వాయిస్ టుడే ).......... రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమం క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డికి సోమవారం చేగొమ్మ ప్రజలు, రైతులు పుష్పగుచ్చం అందజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చేగొమ్మ గ్రామానికి చెందిన కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండపర్తి సురేష్ మాట్లాడుతు... దశాబ్దాల నుండి చేగొమ్మ గ్రామం గుండా కొండాపురం, చెగోమ్మ నుండి తురుక గూడెం గ్రామాలకు రాకపోకలు సాగించేందుకు ప్రజలు, రైతులు అనేక అవస్థలు పడ్డారని, ఈ సమస్యను పరిష్కరించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి , క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి దృష్టికి తేగా వెంటనే సంబంధిత అధికారులతో సర్వే చేయించి అంచనా వేయించి, సంబంధిత గ్రామాలకు సుమారు 7 కిలోమీటర్ల దూరం గల రోడ్లకు సుమారు 9 కోట్ల నిధులు మంజూరు చేశారని తెలిపారు. మా గ్రామలపై ప్రతేక శ్రద్ధ తీసుకొని రోడ్లను మంజూరు చేయటంలో సహకరించిన తుంబూరు దయాకర్ రెడ్డిని గ్రామస్థులతో కలిసి కృతజ్ఞతలు తెలిపి, పుష్పగుచ్ఛం అందజేసి, ఘనంగా సన్మానించారు. అనంతరం దయాకర్ రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే ఈ రోడ్లకు టెండర్లు పిలిచి, పని ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు మల్లీడి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ రెడ్డిమల్ల రవణమ్మ వెంకన్న, తెలంగాణ బీసీ సంఘం పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ పోశం నాగార్జున నాయకులు చీమలదారి రాములు, కొండా యాదగిరి, అంబాల నర్సయ్య, చీమల దారి సీతారాములు, మద్దినేని అశోక్, మద్దినేని వెంకన్న, ఇద్దగాని కృష్ణ, అంబాల నర్సయ్య, రాయపూడి ఉపేందర్, అంబాల వల్లెక్కి, కొండ నాగేశ్వరావు, కుక్క బతుకయ్య, వెంకన్న, ఉపేందర్, బత్తుల రాములు, చీమలదారి వెంకన్న, ఐతగాని రామలింగం, అంబాల వెంకటరాములు, పలువురు రైతులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపైకి మురుగునీరు రాకుండా సైడ్ డ్రెయిన్ నిర్మించాలి: సిపిఎం డిమాండ్

. భద్రాచలం, మార్చి 24 ( వాయిస్ టు డే): భద్రాచలం జగదీష్ కాలనీ శివారు ఎల్బీజీ నగర్ గుట్టపై గల ప్రాంతంలో డ్రైనేజీ నిర్మించకపోవడం వల్ల మురుగునీరు రోడ్లపైకి వచ్చి తీవ్ర దుర్వాసన వస్తుందని చుట్టుపక్కల ప్రజలు పిల్లలు రోగాల బారిన పడుతున్నారని సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అన్నారు. భద్రాచలం పట్టణం 19వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో జగదీష్ కాలనీ శివారు ప్రాంతంలో సిపిఎం బృందం స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది. ప్రజలు పలు రకాల సమస్యలు సర్వే బృందం దృష్టికి తీసుకురావడం జరిగింది. ఎల్బీజీ నగర్ శివారు లైన్ లో మిషన్ భగీరథ పైపులు వేయకపోవడం తో మంచినీరు అందడం లేదని వాపోయారు. వీధిలైట్లు వేయటం లేదని అన్నారు. రేషన్ కార్డులు పింఛన్లు ఇంటి పన్నులు తదితర సమస్యలు సర్వే బృందం దృష్టికి వారు తీసుకువచ్చారు. సిపిఎం సర్వేలో వచ్చిన సమస్యల పరిష్కారం కోసం ప్రజల మద్దతుతో కృషి చేస్తామని పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వార్డు కన్వీనర్ డి సీతాలక్ష్మి , శాఖ కార్యదర్శి డి రామకృష్ణ, కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



వాయిస్ టుడే

హైదరాబాద్
మంగళవారం, 25 మార్చి 2025



## అంగన్వాడీలకు ఇచ్చిన ప్రభుత్వ హామీ అమలు చెయ్యాలి

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి 24: తెలంగాణ రాష్ట్ర అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ అనుబంధం ఏఐటీయూసీ రాష్ట్ర పిలుపులో భాగంగా సోమవారం భద్రాద్రి కలెక్టర్ కార్యాలయం లో జరిగిన గ్రీవెన్స్ లో జిల్లా అస్టెంట్ కలెక్టర్ వేణుగోపాల్ కి సమస్య లపై వినతిపత్రం అందించారు. భారతదేశంలో ఐసిడిఎస్ సంస్థ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తి చేసుకుని స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్న సందర్భంగా అంగన్వాడి టీచర్లు ఆయాల సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు దీని కారణంగా అంగన్వాడి కేంద్రాలు సరిగ్గా నడిపే పరిస్థితి లేదు కావున ఈ సమస్యలు తమ దృష్టికి తీసుకొస్తున్నాం ప్రభుత్వము ఇచ్చిన హామీ ప్రకారము అంగన్వాడీ టీచర్లకు ఆయాలకు రూపాయలు 18 వేతనం అమలు చేయాలి రెండోది పాఠశాలలతో సమానంగా వేసవి సెలవులు అమలు చేయాలి .2024 జులై నెలలో అంగన్వాడి టీచర్ ఆయాలను రిటైర్మెంట్ చేసి ఇంతవరకు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వలేదు వీరికి ప్రభుత్వము ఒప్పుకున్న ప్రకారము రెండు లక్షలు టీచర్ కి ఒక చెల్లించాలి వాలంటరీ రిటైర్మెంట్ అంగన్వాడీలకు ఆమోదించాలి మినీ అంగన్వాడి లకు మెయిన్ అంగన్వాడి గా ప్రమోషన్ ఇచ్చిన తర్వాత కూడా వారికి మెయిన్ అంగన్వాడి వేతనాలు చెల్లించడం లేదు వారికి వెంటనే బకాయిలు చెల్లించి మెయిన్ అంగన్వాడి ల హోదా కల్పించి జీతాలు చెల్లించాలని .పాత మొబైల్ స్థానం లోకొత్త మొబైల్ ఇవ్వాలి ప్రింటెడ్ రిజిస్టర్ లు సప్లై చేయాలి ,జిరాక్స్ ఖర్చులు చెల్లించాలి ,గుడ్లను.ప్రభుత్వమే సరఫరా చేయాలి సెంటర్ అద్దెలు నెలల తరబడి బకాయిలుఉంటున్నాయి కావున ప్రతినెల అద్దెలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు టీచర్ పోస్టులు ఆయా పోస్టుల తో సహా సిడిపిఓ సూపర్వైజర్ ఎల్డిసి యూ డి సి పోస్ట్ లు కూడా భర్తీ చేయాలివ అంగన్వాడిల జీతము ప్రతినెల 1వ తేదీన చెల్లించాలి,సమ్మె కాలపు జీతాలు చెల్లించాలి, సమ్మె కాలంలో పెట్టినటువంటి కేసులు ఎత్తివేయాలి తదితర డిమాండ్తో గౌరవనీయులు జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించినము, ప్రభుత్వానికి నివేదించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్, జిల్లా అధ్యక్షులు గోనే మణి, ప్రమీల, సరోజ, కృష్ణవేణి, లక్మి, సత్యవతి, రమాదేవి, నాగమణి, రమ లక్మి, దన లక్మి, సుశీల,నాయకులు హాజరైనారు.

## పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేలా కృషి చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజుని అభినందించిన సిఆర్పిఎఫ్ అధికారులు

### సిఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ చారుసిన్హా చేతుల మీదుగా డీజి డిస్క్ ప్రశంసా పత్రాన్ని అందుకున్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి 24: జిల్లా పోలీసు అధికారులు,సిబ్బంది ఇతర శాఖల అధికారులను సమన్వయం చేస్తూ గడచిన పార్లమెంటు ఎన్నికలను సజావుగా జరిగేలా కృషిచేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కి ఈ రోజు సిఆర్పిఎఫ్ ఐజిపి చారుసిన్హా ప్రత్యేకంగా అభినందనలు తెలిపి డీజి డిస్క్ ప్రశంసా పత్రాన్ని అందజేశారు.ఈ రోజు హైదరాబాదులోని సిఆర్పిఎఫ్ సౌత్ సెక్టార్ కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో ఎస్పీ రోహిత్ రాజు వీటిని స్వీకరించారు.నిషేధిత మావోయిస్టు ప్రభావిత జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేసి సమర్థవంతంగా పార్లమెంట్ ఎన్నికలను పూర్తి చేసినందులకు గాను ఈ గుర్తింపు లభించింది.జిల్లాలో విధులు నిర్వర్తించే పోలీస్ అధికారులు,సిబ్బంది సమిష్టి కృషి వల్లనే పార్లమెంట్ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమర్థవంతంగా పూర్తి చేయగలిగామని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు.



## పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి 24: అశ్వాపురం మండలం మల్లెలమడుగు గ్రామంలో ఉన్న జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ పరిశీలనలో భాగంగా కలెక్టర్ అన్ని గదులను కలెక్టర్ కలియ తిరిగారు. ఎలక్ట్రిసిటీ, తాగునీరు తదితర మౌలిక వసతులను క్షుణ్ణంగా పరిశీలించారు. పరీక్షల నిర్వహణ పైన చీఫ్ సూపరింటెండెంట్ కి పలు సూచనలు అందించారు. వార్షిక పరీక్షలకు ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారు అనే వివరాలను, పరీక్షా కేంద్రంలోని ఏర్పాట్లను గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పరీక్షల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణకు సంబంధించిన రికార్డులను, ప్రశ్న పత్రాలు, పరీక్షల అనంతరం జవాబు పత్రాల తరలింపునకు సంబంధించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్ష కేంద్రాల్లోకి తీసుకురాకుండా నిశితంగా పరిశీలించాలని అన్నారు.ఎక్కడ కూడా కాపీయింగ్‌కు ఆస్కారం ఉండకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, కాపీయింగ్‌కు పాల్పడితే మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ చేయాలని నిర్వాహకులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్షలు ముగిసేంత వరకు కూడా ఎంతో అప్రమత్తతతో పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రశ్న పత్రాలను తప్పనిసరిగా తగిన పోలీసు బందోబస్తు మధ్య కేంద్రాలకు తరలించాలని, ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు.

ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట పరీక్ష కేంద్రం చీఫ్ సూపర్డెంట్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల సాధన కోసం భారీ ధర్నా....

### సిపిఎం ఆధ్వర్యంలో భారీగా తరలివచ్చిన ప్రజలు : భారీ ప్రదర్శన



పాలేరు, మార్చి23 (వాయిస్ టుడే )బీ ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఎండిఓ ఆఫీస్ కార్యాలయంఆవరణలో సిపిఎం ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై గత వారం రోజులుగా గ్రామాల్లో సర్వే నిర్వహించి ఆ యొక్క సర్వేలో తేలిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలో పెద్ద ఎత్తున మహా ప్రదర్శన నిర్వహించారు. ప్రధానంగా తిరుమలాయపాలెం మండల కేంద్రంలో 130 మందికి ప్లాట్లు ఇచ్చారు కానీ స్థలాలు చూపెట్టకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారని, డబుల్ బెడ్ రూమ్ వాసులకు పొజిషన్ సర్టిఫికెట్ లేకపోవడం వల్ల హక్కుదారుల గా ఉండలేకపోతున్నారని, మండలంలో గోపాయగూడెంలో రేషన్ షాప్ ఏర్పాటు చేయాలని, మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్, పబ్లిక్ టాయిలెట్స్ ఎస్బిఐ బ్రాంచ్ మండల కేంద్రానికి అభివృద్ధికి నిధులు కేటాయించాలని, మండలంలో కొత్త ఇండ్లు మంజూరు చేయాలని, రేషన్ కార్డులు పెన్షన్లు 200 యూనిట్లు కరెంటు 500 గ్యాస్ పథకం ఇంటి స్థలం యొక్క సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని ప్రజలందరూ ఇండ్లు కట్టుకోవడం కోసం ఎదురుచూస్తున్న కాలనీలు మంజూరు కావడం లేదని చాలా కాలనీలలో ఇంటికొక పట్టా కప్పుకొని నివసించాల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన చెందారు.భూమి సమస్యలు పరిష్కారం కాకా,పట్టాలు రాక, సమస్యలు పేరుకుపోయాయని అన్నారు. మండల కేంద్రమైన తిరుమలాయ పాలెం జిల్లాలను అత్యంత వెనుకబడిన మండల కేంద్రం ఉన్నదని, దాని అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తాసిల్దార్ పీవీ రామకృష్ణకు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎర్ర శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు బసీరుద్దీన్, మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, నాయకులు దాసరి మహేందర్, తుళ్లూరు నాగేశ్వరరావు, అంగిరేకుల నరసయ్య, కొత్తపల్లి వెంకన్న, వశపొంగు వీరన్న, వేగినాటి మంగతాయి, దొండేటి సుగుణమ్మ,

నెరుసుల వెంకటేష్, సోము పొంగు రాము, కొమ్ము వెంకన్న, తంగేళ్ల రమేష్, పుట్టల గురువయ్య, సిద్దుల వెంకన్న, గుండమల్ల ఉపేందర్, షేక్ ఖాసీం, సరోజన, ఉపేంద్ర, మద్దినేని శ్రీనివాస్, కోడి లింగయ్య, చాగంటి శ్రీను, రాంబాబు, ప్రభాకర్, పుసులూరి వీరభద్రం, గోపోజు రవి, పప్పుల ప్రసాద్, ఉపేందర్, కాంపాటి బాబురావు, దొండేటి నిర్మల్ రావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలను ఆయా శాఖల అధికారులు వెంటనే పరిష్కరించాలి

### యాదాద్రి భువనగిరి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి

భువనగిరి ( వాయిస్ టుడే ప్రతినిధి):- వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అర్జీలను స్వీకరించారు.సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 57అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 43, మున్సిపాలిటీ 3, జిల్లా పంచాయతీ శాఖ 3, గ్రామీణాభివృద్ధి శాఖ 2,దేవాదాయ శాఖ , సంక్షేమ , లేబర్, వ్యవసాయ, సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ లకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగన్మోహన్ ప్రసాద్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ మణికంఠ నగర్‌లో సీసీ కెమెరాలు ప్రారంభోత్సవం

### ముఖ్య అతిథులుగా పాల్గొన్న అజయ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ సింగరెడ్డి పద్మారెడ్డి.



వాయిస్ టుడే న్యూస్, మార్చి 24 బోడుప్పల్ : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ పరిధిలోని మణికంఠ నగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు 17వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పోగుల నర్సింహారెడ్డి, ఐదవ డివిజన్ మాజి కార్పోరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి, మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ విశ్వం గుప్త తదితరులు పాల్గొని సీసీ కెమెరాలు ప్రారంభించారు. ఒక్క సీసీ పదిమంది పోలీసులతో సమానమని, కాలనీలో ఎలాంటి నేరాలు అవాంఛనీయ ఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని, కాలనీవాసులు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని ముఖ్య అతిథులు అన్నారు.ఈ కార్యక్రమంలో మణికంఠ నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి,ఆర్గనైజింగ్ సెక్రటరీ సంతోష్ గౌడ్,అడ్వైజర్లు బ్రహ్మాచారి,వెంకటేశ్వర్లు,నరసింహ నాయక్, కాలనీవాసులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## లబ్దిదారులకు సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ మార్చ్ 24(వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన ఒరిగంటి వెంకటరమరాజు కు రూ.60,000/-, జి. లక్ష్మమ్మ కు రూ. 35,000/-ల చెక్కులు అందజేశారు..అనంతరం కూన శ్రీశైలం గౌడ్ రోజువారి కార్యాచరణలో భాగంగా తన నివాసం వద్ద నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని.. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. నియోజకవర్గం ప్రజలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు..ప్రజాపాలనలో ప్రజా సంక్షేమనికి మన కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందాన్నారు.. నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పడుతానన్నారు.. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు...

## డ్రైనేజీ సమస్యలపై ఐ.డి.పి.ఎల్ ప్రజావాణిలో జి.ఎం ని కలిసిన బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి



కుత్బుల్లాపూర్ మార్చ్ 24(వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలో గాజులరామారం డివిజన్ మహదేవపురం మరియు మెట్కాన్ గూడ అయ్యప్ప కాలనీలో డ్రైనేజీ సమస్యలపై ఐ.డి.పి.ఎల్ ప్రజావాణిలో జి.ఎం ని కలిసిన బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి మరియు టీ బ్లాక్ ప్రెసిడెంట్ మధిరాల శేఖర్ పాల్గొన్నారు.

## మహిళా శిరోమణి జాతీయ పురస్కారాన్ని అందుకున్న బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం జనరల్ సెక్రటరీ శ్రావణీ పగడాల



హైదరాబాద్ : మార్చ్ 24: తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ మరియు సావిత్రీబాయి పూలే ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటుచేసిన మహిళా శిరోమణి జాతీయ పురస్కారం అనే కార్యక్రమం రవీంద్రభారతి లో ఘనంగా నిర్వహించారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా హాజరైన బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం జనరల్ సెక్రటరీ శ్రావణీ పగడాల పాల్గొని మహిళా శిరోమణి జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన కమిటీ సభ్యులు పరమేశ్వరి, సవితారాణి, గాజుల మధులత ,నిర్మల, ధనలక్ష్మి ,ఎం నరసయ్య, భాగ్య ,గోపి బోయ, శీనివాస్ యాదవ్, ఉప్పు సత్యనారాయణ, పీ బడే సాబ్ జి వెంకటస్వామి, ఎం మై బూస్, శ్రీకాంత్ శ్రావణి పగిడాల తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఓబీసీ సెల్ అధ్యక్షుడు నూతి శ్రీకాంత్ గౌడ్, టిపిసిసి ప్రధానకార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డితో సమావేశం”



కుత్బుల్లాపూర్ మార్చ్ 24(వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్ర ఓబీసీ సెల్ అధ్యక్షులు,రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ టిపిసిసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిమర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు రవి ముదిరాజ్,రాష్ట్ర ఓబీసీ సెల్ జాయింట్ కన్వీనర్ భరత్ గౌడ్,జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి చిరంజీవి పాల్గొన్నారు.